తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం






బుధవారం డిసెంబర్ 31 2025 | సంపుటి :03 | సంచిక :180 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


## బెంగాల్ సర్కార్ వల్లే సరిహద్దుల్లో కంచె వేయలేకపోతున్నాం: అమిత్ షా



పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. పేజి 2లో

## సంస్కరణల ఎక్స్‌ప్రెస్'లో భారత్ ప్రయాణం

### మోదీ 2025 రివైండ్

దిల్లీ: 2025 చివరకు వచ్చేసింది. ఇంకొన్ని గంటల్లో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. ఈ సందర్భంగా ఈ ఏడాది భారత ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. ఇది సంస్కరణల సంవత్సరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. "సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లో భారత్ ప్రయాణం ప్రారంభించింది. ఈ ఏడాది వివిధ రంగాల్లో తీసుకొచ్చిన గణనీయమైన మార్పులు.. పేజి 2లో



## అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించిన మమతాబెనర్జీ



2లో

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

**అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు**

**భారీగా తరలివచ్చిన ప్రముఖులు**

**సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం**






తిరుమలతెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణేష్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ జారీ

**కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు**

**కొత్త జిల్లాలతో 28కి పెరిగిన జిల్లాల సంఖ్య**



రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. పేజి 2లో

## తిరుపతి ఆలయాల్లో భక్తుల రద్దీ

ఏపీ వ్యాప్తంగా పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. వేకువజామునే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. అటు తిరుమలలోనూ గత అర్ధరాత్రి నుంచే వైకుంఠ ద్వారాలు తెరుచుకోగా.. ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇక తిరుపతిలోని శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభమైంది. అర్ధరాత్రి 1:35 గంటలకు ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. పేజి 2లో



**తిరుమలలో ఆధ్యాత్మిక పరిమళాలు**

స్వర్ణరథంపై ఊరేగిన మలయప్పస్వామి




2లో

## సంక్రాంతికి మరో 11 ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే



2లో

## గ్రూప్-1 కేసులో ముగిసిన వాదనలు.. జనవరి 22న తీర్పు



2లో

## చంద్రబాబు చరిత్ర రాయాలంటే పేజీలు సరిపోవు

**చంద్రబాబుపై పుస్తకావిష్కరణలో ఎంపి కేశినేని**




విజయవాడ,డిసెంబరు : సీఎం చంద్రబాబు నాయుడు చరిత్ర రాయాలంటే ఎన్ని పేజీలు అయినా సరిపోవని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన చంద్రబాబు పేరుతో బాయన శేఖర్ బాబు రాసిన పుస్తకాన్ని ఎంపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంగా చంద్రబాబు చేసిన సేవలను గుర్తు చేసేలా రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు ఆనందంగా ఉందన్నారు. పేజి 2లో

## గోదావరి- బనకచర్లపై గట్టిగా పోరాడింది మేమే: హరీశ్‌రావు

**ప్రభుత్వ వైఖరిపై విమర్శ:** గోదావరి-బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తాము పోరాడుతుంటే, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం కేంద్ర సమావేశంలో సంతకాలు చేసి వచ్చి బయట అబద్ధాలు చెబుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు.

**కమిటీ నియామకం:** చంద్రబాబు నాయుడు కమిటీ వేసిన వారానికే రేవంత్‌రెడ్డి కూడా ఒక కమిటీ వేశారని, అందులో ఆరుగురు సభ్యులు ఆంధ్రప్రదేశ్‌తో సంబంధం ఉన్నవారేనని ఆయన ఆరోపించారు.

**నీటి వాటా వివాదం:** గోదావరి నీటిని కృష్ణాలో కలిపితే తెలంగాణకు అదనపు నీరు రావాల్సి ఉంటుందని, కానీ ఏపీ ప్రభుత్వం ఆ నీటిని నల్లమల సాగర్‌కు తరలించాలని చూస్తోందని పేర్కొన్నారు.



హైదరాబాద్: గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుందని గట్టిగా పోరాటం చేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "బనకచర్ల విషయంలో కేంద్రం ఏర్పాటు చేసిన సమావేశానికి వెళ్లొద్దని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించాం. పేజి 2లో

## గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.
“క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలి” అని ఆదేశించారు.

## దుర్గం చెరువు ఆక్రమణలకు చెక్ పెట్టిన హైడ్రా



హైదరాబాద్: నగరంలోని దుర్గం చెరువు ఆక్రమణలకు హైడ్రా అధికారులు చెక్ పెట్టారు. మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ వైపు దుర్గం చెరువులో దాదాపు 5 ఎకరాల మేర ఉన్న ఆక్రమణలను హైడ్రా సిబ్బంది మంగళవారం తొలగించారు. చెరువులో మట్టితో నింపి వాహనాల పెయిడ్ పార్కింగ్ కోసం వినియోగించి ప్రతి నెలా రూ.50 లక్షల వరకూ అద్దెలు వసూలు చేస్తున్న దందాకు తెరదించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని ఆక్రమణలను తొలగించారు. అక్కడి వాహనాలను ఖాళీ చేయించి ప్రస్తుతానికి ఫెన్సింగ్ వేశారు. తర్వాత మట్టిని తొలగిస్తామని అధికారులు తెలిపారు. కబ్జాల పర్వంపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు.ఐటీ కారిడార్‌లో ఒకప్పుడు 160 ఎకరాల మేర ఉన్న ఈ చెరువు ప్రస్తుతం 116 ఎకరాలుగా మిగిలిపోయింది. చెరువుకు ఉత్తర దిశ మినహా.. మూడువైపులా ఆక్రమణలకు గురైంది. కబ్జాల పర్వం ఎలా సాగిందో ఎన్ఆర్ఎస్‌సీ అందించిన శాటిలైట్ చిత్రాలు కళ్లకు కడుతున్నాయి.

# తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్: తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్లుగా జి.శ్రీజన, టి.వినయ్ కృష్ణారెడ్డి నియమితులయ్యారు. నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి నిజామాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా బడుగు చంద్రశేఖర్, నారాయణపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉమాశంకర్ ప్రసాద్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.
వాణిజ్య పన్నుల శాఖలో భారీగా బదిలీలు
వివిధ హోదాలకు చెందిన 21 మంది అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాణిజ్య పన్నులశాఖ అధికారులను వివిధ డివిజన్లకు బదిలీ చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. హైదరాబాద్ రూరల్ ఏజేసీగా రాజేశ్ కుమార్, పంజాగుట్ట ఏజేసీగా సుధామల్లు రజిని, సికింద్రాబాద్ ఏజేసీగా శ్రీలక్ష్మి మంగళదీప్తి నియమితులయ్యారు.

# తిరుమలలో ఆధ్యాత్మిక పరిమళాలు

మొదటి పేజీ తరువాయి
వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. భక్తుల కిటకిట, వీఐపిల రాకతో తిరుమల సందడిగా మారింది. కుసుమాల సువాసనలు, పరిమళాలతో అంతగా శోభాయమానంగా ఉంది. పూల అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. దీనికితోడు గోవింద నామస్మరణాలతో ఆధ్మాత్మికత ఉట్టిపడుతోంది. స్వామి దర్శనం కాకున్నా మాడవీధుల్లో భక్తులు సందడిగా కనిపించారు. ఈ క్రమంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగుతూ భక్తులకు అభయప్రదానం చేశారు. దీంతో స్వర్ణరథం వద్ద కోలాటాలు, భజనలు, హారతలు ఆకట్టుకున్నాయి. మరోవైపు ఉత్తర ద్వార దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. దీంతో కొండపై రద్దీ నెలకొంది.

# గోదావరి- బనకచర్లపై

## గట్టిగా పోరాడింది మేమే: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి
సమావేశానికి వెళ్లనని చెప్పిన సీఎం.. మీటింగ్‌కు వెళ్లి సంతకం చేశారు. కేంద్ర జలవనరులశాఖ సమావేశం అజెండాలో గోదావరి-బనకచర్ల అంశం ఉంది. సమస్య పరిష్కారానికి ఇరు రాష్ట్రాలు కలిసి కమిటీ వేసుకుని ముందుకువెళ్తాయని ఏపీ మంత్రి చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి తల ఊపి బయటికి వచ్చి ప్రజలకు అబద్ధాలు చెప్పారు. బనకచర్లపై ముందుకు వెళ్లే విషయంలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు కమిటీలు వేశాయి.చంద్రబాబు కమిటీ వేసిన వారానికే రేవంత్‌రెడ్డి కూడా ఒక కమిటీ వేశారు. చంద్రబాబు అనుకూల అధికారి ఆదిత్యనాథ్‌దాస్ నేతృత్వంలో ఏడుగురితో రేవంత్‌రెడ్డి కమిటీ వేశారు. రేవంత్‌రెడ్డి వేసిన కమిటీలో ఆరుగురు ఏపీతో సంబంధం ఉన్నవారే ఉన్నారు.
బనకచర్లను ఏపీ ప్రభుత్వం ఎందుకు వెనక్కు తీసుకుందో కూడా ఈ ప్రభుత్వానికి తెలియదు. గోదావరి నీళ్లు కృష్ణాలో కలిపితే.. ఆ మేరకు మనకు అదనంగా నీళ్లు ఇవ్వాల్సి ఉంటుంది. గోదావరి-బనకచర్లపై కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు లేఖలు రాశాయి. 64 టీఎంసీలు కోరుతూ కర్ణాటక, 21 టీఎంసీలు కోరుతూ మహారాష్ట్ర లేఖ రాశాయి. ఆ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు లేఖలు రాయడంతో బనకచర్లపై ఏపీ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. గోదావరిని కృష్ణాలో కలపకుండా నల్లమల సాగర్‌లో కలపాలనేది ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచన. బచావత్ ట్రైబ్యునల్ నుంచి తప్పించుకునేందుకు మరో రూపంలో ఏపీ ప్రాజెక్టుచేపడుతోంది. గోదావరి-నల్లమల సాగర్‌కు ఏపీ ప్రభుత్వం టెండర్లు కూడా వేసింది. టెండర్ల గడువు ముగిసిన తర్వాత ఈ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఒప్పుకొని కమిటీ వేశాక.. సుప్రీంకోర్టులో కేసు వేస్తే ఏం ప్రయోజనం. ఏపీ చేపడుతున్న ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు రెండు రకాలుగా నష్టం” అని హరీశ్‌రావు వివరించారు.

# కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు వివరించారు. కేవలం 34 రోజుల్లోనే ఈ పనుల నిర్వాహణకు నిధులు కేటాయించామని చెప్పుకొచ్చారు. కొబ్బరి చెట్లకు నష్టం కలుగకుండా సంరక్షణ చర్యలు చేపడతామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.4 వేల కోట్లతో పంట కాలువలు, మురుగు కాలువలు ఆధునీకీకరిస్తామని తెలిపారు. కోనసీమ ప్రాంతనీలో కోకో బోర్డు ఏర్పాటు చేయడానికి కేందప్రభుత్వంతో సంప్రదిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫఉకేషన్ జారీ

మొదటి పేజీ తరువాయి
కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి మారనుంది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నదాని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరుల సేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది. తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్ధత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సమగ్ర సేవలు, వేగవంతమైన పరిపాలన, వనరుల సమర్థవంతమైన వినియోగం అందించగలిగే అవకాశాలు పెరుగుతాయని ఏపీ సర్కార్ అనుకుంటుంది. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి రెవెన్యూ డివిజన్‌కు మార్చారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొండుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాల సరిహద్దులను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది.

## చంద్రబాబు చరిత్ర రాయాలంటే పేజీలు సరిపోవు

మొదటి పేజీ తరువాయి
సీఎంగా 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో కూడా ఆయన పాత్ర కీలకమని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఏపీ, విభజన ఏపీ అబివృద్ధిలో చంద్రబాబు ప్రస్తావన లేకుండా చరిత్ర లేదన్నారు. ఎంత కోపం ఉన్నా.. ఎంత పని ఒత్తిడి ఉన్నా.. ముఖంలో కనిపించకుండా పని చేసే ఏకైక నేత చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు జీవితమే పెద్ద చరిత్ర అని.. దేశంలోనే ఆయనది ప్రత్యేక స్థానమని చెప్పుకొచ్చారు. దేశంలో నదుల అనుసంధానం చేయాలని అనేక మంది ప్రధానులు కలలుగంటున్నారని.. చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి చూపించారని తెలిపారు.
చంద్రబాబు ప్రవేశ పెట్టిన అనేక పథకాలు నేడు కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని దేశం మొత్తం కూడా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రం అబివృద్ధి చెందాలన్నా, సంక్షేమం ముందుకు వెళ్లాలన్నా చంద్రబాబు వల్లే సాధ్యమని వెల్లడించారు.

# సంస్కరణల ఎక్స్‌ప్రెస్’లో భారత్ ప్రయాణం

మొదటి పేజీ తరువాయి
దేశాభివృద్ధికి మరింత ఊతమిచ్చాయి. వికసిత్ భారత్ నిర్మాణానికి ఇవి దోహదపడుతున్నాయి” అని మోదీ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. జీఎస్టీ సంస్కరణలు, బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐ, లేబర్ కోడ్‌లు, న్యూక్లియర్ ఎనర్జీ కోసం శాంతి చట్టం, ‘వీబీ జీ రామ్ జీ’ వంటి ఘటనలను ప్రధాని ఈ సందర్భంగా ఉదహరించారు.
వస్తు సేవల పన్నులో రెండు శ్లాబులను తొలగిస్తూ కీలక సంస్కరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 5శాతం, 18శాతం శ్లాబులను అమలు చేస్తున్నారు. దీని వల్ల కోట్లాది కుటుంబాలపై భారం తగ్గడమే గాక, గిరాకీ పెరిగిందని మోదీ గుర్తుచేశారు. ఇక, ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రూ.12లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం.. వేతన జీవులకు ఊరట కల్పించడంతో పాటు మార్కెట్లో వినిమయాన్ని పెంచిందని తెలిపారు.

# అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించిన మమతాబెనర్జీ

మొదటి పేజీ తరువాయి
బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు . రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, దిల్లీలో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు.బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మమత ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం భూమిని ఇచ్చిందన్నారు. తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు. భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కేంద్రం ‘ఎస్ఐఆర్’ పేరుతో కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు.
సర్ ప్రక్రియను ఇంత హడావిడిగా చేపట్టాల్సిన అవసరం ఏముందని కేంద్ర ప్రభుత్వాన్ని మమత ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక ఎందరో బీఎల్‌వోలు, అధికారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణల్లో భాగంగా ఓటర్ల జాబితాలో 1.5 కోట్ల మంది పేర్లను తొలగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇందులో రాష్ట్రంలోని ఆదివాసీలు, అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు.

## బెంగాల్ సర్కార్ వల్లే సరిహద్దుల్లో కంచె వేయలేకపోతున్నాం: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి
వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా అన్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## సంక్రాంతికి మరో 11 ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సంక్రాంతి పండగకు దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటికే ప్రకటించిన రైళ్లకు అదనంగా మరో 11 ట్రైన్లను నడపనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి 7 నుంచి 12వ తేదీ మధ్య కాకినాడ-వికారాబాద్, వికారాబాద్-పార్వతీపురం, పార్వతీపురం-వికారాబాద్, పార్వతీపురం-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-పార్వతీపురం, కాకినాడ టౌన్-వికారాబాద్ మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఆయా రైళ్లలో 1ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ కోచ్‌లతో పాటు సెకండ్ క్లాస్ కోచ్‌లు కూడా అందుబాటులో ఉంటాయయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఆయా రైళ్లకు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని పేర్కొంది. రైళ్ల వివరాలు ఇవీ..ద

## గ్రూప్-1 కేసులో ముగిసిన వాదనలు.. జనవరి 22న తీర్పు

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: గ్రూప్-1 ఫలితాలను రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతోపాటు పలువురు ఉద్యోగులు దాఖలు చేసిన అప్పీళ్లపై హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరు వైపులా వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం జనవరి 22న తీర్పు వెల్లడిస్తామని తెలిపింది.
టీజీపీఎస్సీ తరపున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరీక్షలు జరిగాయన్నారు. మూల్యాంకనంలో అవకతవకలు జరగకూడదన్న లక్ష్యంతో ఇద్దరి చేత చేయించారని తెలిపారు. పరీక్ష కేంద్రాల పెంపు, పరిపాలనాపరమైన సౌలభ్యం కోసం ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు హాల్‌టికెట్లను వేర్వేరుగా జారీ చేసిందని చెప్పారు. పరీక్షల్లో కాపీయింగ్ జరిగిందని ఎలాంటి ఆరోపణలు లేవని వెల్లడించారు. అర్హత సాధించిన అభ్యర్థుల తరపున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరీక్షల్లో అర్హత సాధించలేనివారు కోర్టును ఆశ్రయించారన్నారు. రెండు హాల్‌టికెట్లు ఉంటాయని పరీక్షలకు ముందే వెల్లడించినా అప్పుడు అభ్యంతరం చెప్పకుండా, ఫలితాలు విడుదలయ్యాక పిటిషన్ వేయడం చెల్లదన్నారు.

## తిరుపతి ఆలయాల్లో భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి
వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దీంతో క్యూలైన్లు అన్ని వైపులా భక్తులతో కిక్కిరిసిపోయాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో మార్మోగింది. అదే విధంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు పోటెత్తారు. దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను తీసుకురావాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకుంటున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. కాలనీ సంక్షేమ సంఘాలు స్థానిక సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్,కనకరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ అయ్యప్ప దేవాలయంలో ఘనంగా 34వ వార్షికోత్సవ వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 34వ వార్షికోత్సవ మండల పూజల సందర్భంగా 5వ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులచే లక్ష్మీ గణపతి ఆలయంలో నవకలశ స్థాపన అభిషేకము తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సాయిబాబా స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, అభ్యంజనేయ స్వామి ఆలయాలలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా అయ్యప్ప స్వామి వారికి 108 కలశాలతో అష్టోత్తర కలశాభిషేకము వేదమంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాలలో కాలనీవాసులు, ఆలయ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు.
అలాగే సాయంత్రం స్వామివారిని ఏనుగు అంబారీపై కూకట్పల్లి పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లగా పెద్ద సంఖ్యలో భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# అనన్య క్రియేషన్ వారి నూతన సినిమాని ప్రాంభించిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్..

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లిలోని గోపాల్ నగర్ లో అనన్య క్రియేషన్ వారి భద్రం సి-కేర్ఫుల్ బ్రదర్ అనే నూతన సినిమా సూటింగ్ ని కూకట్పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సినిమాలో హీరోగా నటిస్తున జనసైనికుడు నరేష్ రాయల్ ని , దర్శకుడు జక్కన్నని,సినీ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల పై ఆశ పెట్టుకోకుండా అందరూ కలసి స్వయం ఉపాధిగా నిర్మించిన సందేశాభిముఖీ చిత్రాలను ప్రజలు ఆదరించాలని కోరుకుంటు ఈ సినిమాలో జనసైనికుడు హీరో గా నరేష్ రాయల్ నటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# భరత్ నగర్ హరిహర క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం కూకట్పల్లిలోని శ్రీవిష్ణు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ భరత్ నగర్ లోని మరియు శ్రీ హరిహర క్షేత్రంలో, మూసాపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులను అభినందించారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్, కూకట్పల్లి ఓబిసి సెల్ చైర్మన్ తూము సంతోష్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ చైర్మన్ శ్రీహరి పటేల్, తూము కొండల్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.



# అడుగడుగునా ఆధ్యాత్మికత ఉట్టిపడిన మాళవిక ఆనంద్ సంగీత విభావరి

- కోకిల గానం ఎన్ని సార్లు విన్న చెవికి ఇంపుగానే ఉంటుంది
- యువ గాన కోకిల మాళవిక ఆనంద్ స్వరం అంతే సొంపుగా ఉంటుంది

**తెలుగు వెలుగు, హైదరాబాద్,డిసెంబర్ 30:**
భారతరత్న, ఆనాటి భారతగాన కోకిల "లతా మంగేష్కర్" కు శ్రద్ధాంజలి సందర్భంగా "లగ్ జా గలే" స్వర మాలికను, నేటి మన యువ గాన కోకిల మాళవిక ఆనంద్ తెలంగాణ సరస్వతి పరిషత్ హాల్, రామ్ కోటి లో ఘనంగా గాత్ర కచేరి చేశారు.
యుగళగీతాలతో పాటు దేశ రక్షణకు అనునిత్యం పోరాడే సైనికులకు ఉత్తేజాన్ని ఇచ్చే ప్యాట్రియోటిక్ పాటలతో పాటు భక్తి పారవశ్య పాటలు కూడా మన నవ యువ "మాళవిక" స్వరమాలికలో కొన్ని ఆణిముత్యాలు సబికులను పారవశ్యంలో ముంచేసింది. స్వర్గీయ భారతరత్న లతా మంగేష్కర్ ఆలపించిన గీతాలను అద్భుతంగా ఆలపించడమే కాక అనేక భజన గీతాలను యువ గాన కోకిల, ఆల్ ఇండియా రేడియో గ్రేడెడ్ ఆర్టిస్ట్ మాళవిక ఆనంద్ ఆలపించి ప్రేక్షకులను అలరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, శ్రీరామ సాంస్కృతిక సంస్థ శ్రీరామ యువరాగం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ హాల్లో జరిగిన కార్యక్రమం ప్రేక్షకులను కట్టిపడేసింది. బహుముఖ ప్రజ్ఞాశాలి మాళవిక ఆనంద్, ఇప్పటి వరకు 700 పైచిలుకు కచేరీలు, చేయడమే కాకుండా మూడుసార్లు అమెరికా, ఒకసారి దుబాయిలో తన సంగీత విభావరి లో గళాన్ని వినిపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ప్రపంచ తెలుగు మహాసభలలో ఆధ్యాత్మిక గాయనిగా వేదికలు




పంచుకోవడం, అనర్గళంగా 8 భాషలు తెలుగు, హిందీ, కన్నడ, మరాఠీ, మలయాళీ, జోధ్పూర్, ఉర్దూ భాషలు మాట్లాడడం మాళవిక సొంతం. ప్రార్థన గీతంతో జ్యోతి ప్రజలను తో ప్రారంభమైన కార్యక్రమంలో సహ గాయకులుగా సంతోష్ పిట్ల, తరుణ్ రాఘవేంద్ర, పిన్నమరాజు శ్రీ రమణి వి.సాహితీ చేపూరి శ్రేయ తమ గానాలు అందించగా కార్యక్రమ వ్యాఖ్యాతగా, ఎన్ లలిత అద్భుతంగా హిందీ, ఇంగ్లీష్ లో వ్యాఖ్యానం అలవోకగా సాగించింది.

### ఆధ్యాత్మిక గాయానికి అద్భుత పురస్కారం

ఇదే వేదికపై కుమారి మాళవిక ఆనంద్ కు శ్రీరామ




సాంస్కృతిక సంస్థ శ్రీరామ యువరాగం ఆర్ట్ థియేటర్స్, సంయుక్తంగా బాలు లతా మంగేష్కర్ ఆత్మీయ పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ గా శ్రీరామ సాంస్కృతిక సంస్థ కోఆర్డినేటర్ రవికుమార్ కార్యక్రమం సమన్వయం చేయగా, చంద్రశేఖర్ గొర్తి కార్యక్రమం ఆసాంతం పర్యవేక్షించారు. మొత్తంగా స్వర్గీయ, భారతరత్న అవార్డు గ్రహీత లతా మంగేష్కర్, గొంతులో జాలువారిన పాటలు మాళవిక ఆనంద్ పాడి అలరించారు. సుచిత వివేకానందుల గారాల పట్టి మాళవిక. ఆ ఇంట నిత్యం సరస్వతి సరిగమలు ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి మరియు ఎక్కడ చూసినా జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలు దర్శనమిస్తాయి. మాళవిక స్వరమాలికలో అత్యున్నత స్థాయిని అధిరోహించాలని మనసారా అభినందించాలి.

# ముక్కోటి ఏకాదశితో కిటకిటలాడిన ఆలయాలు

- ఉత్తర ద్వార దర్శనం తో మోక్షం

**తెలుగు-వెలుగు,తూ.గో. జిల్లా ప్రతినిధి (సత్తి వెంకట రెడ్డి, అనపర్తి):**
అనపర్తి వైకుంఠ ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని విష్ణాలయాలు,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఇంకా అనేక ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని చామంతి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముక్కోటి ఏకాదశి కి ఎంతో ప్రాముఖ్యత ఉంది.ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజున యోగ నిద్రలోకి వెళ్ళిన మహా విష్ణువు కార్తీక శుద్ధ ఏకాదశి రోజున యోగ నిద్ర నుండి మేల్కొని శ్రీదేవి భూదేవి సమేతంగా ఈ ఏకాదశి రోజున తిరిగి రాగా అప్పుడు ముక్కోటి దేవతలు ఉత్తర ద్వారం చెంత నిలిచి స్వామి దర్శనం చేసుకున్నారని



ప్రతీతి.ఈ కారణంగానే ఈ రోజు ముక్కోటి ఏకాదశి అంటారు.అందుకే ఈ రోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం.కాగా అనపర్తి పాత ఊరిలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని ఆలయ అర్చకులు వేదాంతం సాయి తేజా



స్వామికి వెంకటేశ్వర స్వామి అలంకరణ చేసి తులసి దళాలు, చామంతి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి క్యూ లో నిలబడి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ తేతలి త్రినాధ్ రెడ్డి,విష్ణాలయం కమిటీ ప్రతినిధులు నల్లమిల్లి సీతా రామారెడ్డి, నల్లమిల్లి వెంకట మునీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ఇంట్రెప్రెనేర్స్ అసోసియేషన్ 2026 నూతన డైరీని ఆవిష్కరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి, సి జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
డైరీ మనస్సాక్షికి ప్రతీక డైరీ రాయడమంటే మనల్ని మనం సరిచేసుకోవడమేనని టీపీసీసీ అధికార ప్రతినిధి, సి జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.
కొండాపూర్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో ఎస్ ఈ ఏ సనాతన ఇంట్రెప్రెనేర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, సి జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శి సి. శేషాచల శర్మ, సి ఫౌండర్ అమ్రీత్ ముళ్ళపూడి తదితరులు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జీవిత అనుభవాల నేస్తం డైరీ నిత్య జీవితంలో రోజు జరిగే



కార్యకలాపాలు, గత అనుభవాలు, గడిచిన విషయాలు గుర్తు చేసుకోవడం, ముఖ్యమైన తేదీలు, ఆర్థిక లావాదేవీలు తదితర వాటికి డైరీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డైరీలో రాసిన అంశాలను అప్పుడప్పుడు సమీక్షించుకుంటే మనం చేసిన తప్పుఒప్పులను సరిదిద్దుకోవచ్చు అన్నారు. వ్యక్తి వికాసానికి డైరీ ఎంతో దోహదపడుతుంది అన్నారు. మనలో అంతర్లీనంగా ఉండే సృజనను బయట పెట్టేందుకు దోహదపడుతుంది అన్నారు. జ్ఞాపకాలను పదిలం చేయడంలోనే కాదు సమాచారం అందించడంలోనూ డైరీలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి అన్నారు. నూతన సంవత్సరంలో అందరూ మంచి విజయాలు సాధించాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషలతో జీవితం అనందమయంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సాయి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శరన్ కందాల, కార్యదర్శి ఆనంద్ శర్మ, ఉపాధ్యక్షుడు మనోహర్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, మహిళా విభాగం కార్యదర్శి అనురాధ, శరన్ కశ్యప్, జస్వంత్, శ్రీధర్, విశ్వనాథ్, పవన్, వేణు పెద్ద ఎత్తున అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ బీద ప్రజలకు అందుబాటులో ఉండాలి

**తెలుగు వెలుగు డిసెంబర్ 30**
కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా రూ.50 వేల వరకు ఆరోగ్యశ్రీ అమలు చేసి, ఆ మొత్తానికి మించిన చికిత్స వ్యయాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించాలంటూ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వడ్ల కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరారు.పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా కూలీ పనులు, వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని, అనారోగ్యం వస్తే కార్పొరేట్ ఆసుపత్రుల ఖర్చులను భరించే స్థోమత వారికి లేదని ఆయన పేర్కొన్నారు. నేడు కార్పొరేట్ ఆసుపత్రులు పూర్తిగా వ్యాపార సంస్థలుగా మారిపోయాయని, దీంతో పేద ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే బీటెక్, ఎంటెక్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ సకాలంలో అందకపోవడం వల్ల వారు చదువులు కొనసాగించడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.నూతన సంవత్సరాన్ని సందర్భంగా రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఆరోగ్యశ్రీని సమర్థవంతంగా అమలు చేసి పేద ప్రజలకు పూర్తి స్థాయి వైద్య భద్రత కల్పించాలని సీఎం గారికి ఈ సందర్భంగా వడ్ల కృష్ణ సూచించారు.



**ఇట్లు వడ్ల కృష్ణ రాష్ట్ర అధ్యక్షులు బీసీ విద్యార్థి సంఘం**

# పరమ పవిత్రం వైకుంఠ ఏకాదశి పర్వదినం. వైకుంఠ ద్వార దర్శనం సర్వదా శుభదాయకం...

- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.
ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట్ లోని స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు వేదాశీర్వచనాలతో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. సత్యం శ్రీరంగంని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముక్కోటి దేవతలతో కలిసి శ్రీ మహావిష్ణువు దర్శనమిచ్చే ఈ పర్వదినాన, భగవంతుడి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ శ్రీమన్నారాయణుడి కృపతో మన రాష్ట్రం శాంతి, ఐక్యత, సమానత్వ మార్గంలో ముందుకు సాగాలని, ప్రజల జీవన స్థాయి మరింత మెరుగుపడాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ తూము శ్రీ హరి పటేల్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తూము కొండల్ రావు, పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అడుగడుగునా ఆధ్యాత్మికత ఉట్టిపడిన మాళవిక ఆనంద్ సంగీత విభావరి

» కోకిల గానం ఎన్ని సార్లు విన్న చెవికి ఇంపుగానే ఉంటుంది

» యువ గాన కోకిల మాళవిక ఆనంద్ స్వరం అంతే సొంపుగా ఉంటుంది





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో,డిసెంబర్ 30**
భారతరత్న, ఆనాటి భారతగాన కోకిల "లతా మంగేష్కర్" కు శ్రద్ధాంజలి సందర్భంగా "లగ్ జా గలే" స్వర మాలికను, నేటి మన యువ గాన కోకిల మాళవిక ఆనంద్ తెలంగాణ సరస్వతి పరిషత్ హాల్, రామ్ కోటి లో ఘనంగా గాత్ర కచేరి చేశారు. యుగళగీతాలతో పాటు దేశ రక్షణకు అనునిత్యం పోరాడే సైనికులకు ఉత్తేజాన్ని ఇచ్చే ప్యాట్రియోటిక్ పాటలతో పాటు భక్తి పారవశ్య పాటలు కూడా మన నవ యువ "మాళవిక" స్వరమాలికలో కొన్ని ఆణిముత్యాలు సబికులను పారవశ్యంలో ముంచేసింది. స్వర్గీయ భారతరత్న లతా మంగేష్కర్ ఆలపించిన గీతాలను అద్భుతంగా ఆలపించడమే కాక అనేక భజన గీతాలను యువ గాన కోకిల, ఆల్ ఇండియా రేడియో గ్రేడెడ్ ఆర్టిస్ట్ మాళవిక ఆనంద్ ఆలపించి ప్రేక్షకులను అలరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, శ్రీరామ సాంస్కృతిక సంస్థ శ్రీరామ యువరాగం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ హాల్లో జరిగిన కార్యక్రమం ప్రేక్షకులను కట్టిపడేసింది. బహుముఖ ప్రజ్ఞాశాలి మాళవిక ఆనంద్, ఇప్పటి వరకు 700 పైచిలుకు కచేరీలు, చేయడమే కాకుండా మూడుసార్లు అమెరికా, ఒకసారి దుబాయిలో తన సంగీత విభావరి లో గళాన్ని వినిపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ప్రపంచ తెలుగు మహాసభలలో ఆధ్యాత్మిక గాయనిగా వేదికలు పంచుకోవడం, అనర్గళంగా 8 భాషలు తెలుగు, హిందీ, కన్నడ, మరాఠీ, మలయాళీ, జోధ్పూర్, ఉర్దూ భాషలు మాట్లాడడం మాళవిక సొంతం. ప్రార్థన గీతంతో జ్యోతి ప్రజలను తో ప్రారంభమైన కార్యక్రమంలో సహ గాయకులుగా సంతోష్ పిట్ల, తరుణ్ రాఘవేంద్ర, పిన్నమరాజు శ్రీ రమణి వి.సాహితీ చేపూరి శ్రేయ తమ గానాలు అందించగా కార్యక్రమ వ్యాఖ్యాతగా, ఎన్ లలిత అద్భుతంగా హిందీ, ఇంగ్లీష్ లో వ్యాఖ్యానం అలవోకగా సాగించింది.

ఆధ్యాత్మిక గాయానికి అద్భుత పురస్కారం

ఇదే వేదికపై కుమారి మాళవిక ఆనంద్ కు శ్రీరామ సాంస్కృతిక సంస్థ శ్రీరామ యువరాగం ఆర్ట్ థియేటర్స్, సంయుక్తంగా బాలు లతా మంగేష్కర్ ఆత్మీయ పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ గా శ్రీరామ సాంస్కృతిక సంస్థ కోఆర్డినేటర్ రవికుమార్ కార్యక్రమం సమన్వయం చేయగా, చంద్రశేఖర్ గొర్తి కార్యక్రమం ఆసాంతం పర్యవేక్షించారు. మొత్తంగా స్వర్గీయ, భారతరత్న అవార్డు గ్రహీత లతా మంగేష్కర్, గొంతులో జాలువారిన పాటలు మాళవిక ఆనంద్ పాడి అలరించారు. సుచిత వివేకానందుల గారాల పట్టి మాళవిక. ఆ ఇంట నిత్యం సరస్వతి సరిగమలు ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. ఎక్కడ చూసినా జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలు దర్శనమిస్తాయి. మాళవిక స్వరమాలికలో అత్యున్నత స్థాయిని అధిరోహించాలని మనసారా అభినందించాలి.

# చైనా మాంజా వాడితే జైలే..

## - మట్వాడ పోలీసుల హెచ్చరిక



**తెలుగు వెలుగు వరంగల్, డిసెంబర్ 30**
చైనా మాంజా (చైనా దారం) అమ్మకం,కొనుగోలు లేదా వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మట్వాడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో కరుణాకర్ రావు హెచ్చరించారు. చైనా మాంజా వినియోగం పూర్తిగా నిషేధించబడినదని,దీనిని ఉపయోగిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు.పతంగిలను ఎగురవేయడానికి ప్రభుత్వం అనుమతించిన దారాలను మాత్రమే వినియోగించాలని ఆయన సూచించారు.చైనా మాంజా వాడకం వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు మరియు చిన్న పిల్లలకు తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్‌హెచ్‌వో, ప్రజలు చైనా మాంజాను ఉపయోగించకుండా పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డిని కలిసిన మణికొండలోని సమాఖ్య కాలనీవాసులు





**తెలుగు వెలుగు మణికొండ/డిసెంబరు 30**
అన్ని కాలనీల సమాఖ్య ప్రతినిధులు మంగళవారం కొత్త జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి ని కలిసి, దోమల బెడద యొక్క ప్రధాన సమస్య గురించి చర్చించారు. సరస్సుల నుండి వచ్చే డ్రైనేజీ ప్రవాహాన్ని నిన్న మళ్లించారని కమిషనర్ మాకు తెలియజేశారు, ఇది దోమల పెంపకానికి ప్రధాన కారణంగా గుర్తించబడింది. రెండు సరస్సుల నుండి ఎండిన నీటి హైసింత్‌ను తొలగించి, సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు నిరంతరం లార్విసైడ్‌ను ప్రయోగించాలని మేము అధికారులను అభ్యర్థించాము. కమిషనర్ ప్రకారం, ఈ మళ్లింపుతో దోమల నియంత్రణ గణనీయంగా మెరుగుపడుతుందని భావిస్తున్నారు. మణికొండలోని అన్ని కాలనీలలో పెండింగ్‌లో ఉన్న ఆమోదించబడిన పనులను అమలు చేయడం మరియు ఆక్రమణలను తొలగించాల్సిన అవసరాన్ని కూడా మేము హైలైట్ చేసామన్నారు. అన్ని కాలనీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. దోమల బెడదను నియంత్రించడంలో త్వరలో సానుకూల ఫలితాలు కనిపిస్తాయని మేము ఆశిస్తున్నామన్నారు. మణికొండలోని అన్ని కాలనీల సమాఖ్య అధ్యక్షుడు వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.పి. అవినాష్, ఎం.భరత్ యాదవ్ , డీఎస్ రావ్, సుభాష్ నారాయణ్, రంగాచారి, క్రిష్ణమూర్తి, శంకర్ దేవ్,ఎం. క్రిష్ణ కుమార్,వెంకటేశ్వరరావ్, రామయ్య,కిరణ్,ప్రవీణ,రమేష్ గౌడ్,గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు లక్ష్మణరావు కన్నుమూత



» టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30**
సీనియర్ జర్నలిస్టు, 'మఫసిల్ స్పెషలిస్టు'గా పేరుగాంచిన టీకే లక్ష్మణరావు (70) ఇక లేరు. తెలుగు పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన అధ్యాయాన్ని రాసుకున్న లక్ష్మణరావు కొంతకాలంగా ఆనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. 1954లో తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడులో లక్ష్మణరావు జన్మించారు. తండ్రి తెంపల్లి ఆంజనేయులు. గ్రేడ్ వన్ తెలుగు పండితులు. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో ఇంటర్మీడియేట్, కాకినాడలో బీఏ చదివారు. పి.హెచ్.డి చేశారు. రాజకీయాలంటే విపరీతమైన ఇష్టం వల్ల రోజూ న్యూస్ పేపర్ చదివే అలవాటు ఉండేది. ఆ క్రమంలో 'ఉదయం' పత్రికలో అవకాశం రావడంతో ఊహించని కల నిజమైపోయింది.1984లో ప్రముఖ ఎడిటర్ ఏబీకే ప్రసాద్ సారథ్యంలో 'ఉదయం' పత్రికలో ట్రైనీ సబ్ ఎడిటర్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. సుమారు 38 ఏళ్ల సుదీర్ఘ కెరీర్లో ఉదయం, ఆంధ్రభూమి, వార్త, సాక్షి వంటి ప్రధాన దినపత్రికల్లో వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆయనకు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ప్రేరణ. వృత్తి జీవితంలో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నారు. మొత్తానికి నిలదొక్కుకుని ఉన్నత పదవులు పొందుతూ మెయిన్ స్ట్రీమ్ పత్రికల్లో 38 ఏళ్ల ప్రస్థానం సాగించారు. 'సాక్షి'లో అసిస్టెంట్ ఎడిటర్ గా రిటైరయ్యి గత పదేళ్లుగా విశ్రాంత జీవితం గడుపుతున్నారు.గ్రామీణ విలేకరుల పక్షపాతిగా ఆయనకు పేరుంది. పత్రికా వ్యవస్థకు గ్రామీణ విలేకరులే పునాదిరాళ్లని బలంగా నమ్మే ఆయన, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ 'మఫసిల్ ఎడిటర్'గా ఎంతో గుర్తింపు పొందారు. "వార్త అబద్ధపు పొగడ్తలతో ఉండకూడదు.. వాస్తవానికి దగ్గరగా ఉండాలి.. ఎవరినీ నొప్పించకూడదు" అనే సూత్రాన్ని ఆయన త్రికరణ శుద్ధిగా పాటించారు. భాషలో పరుష పదజాలం పెరుగుతున్న నేటి జర్నలిజం పోకడల పట్ల ఆయన ఎప్పుడూ ఆందోళన వ్యక్తం చేసేవారు.గ్రామీణ విలేఖరులు తెచ్చే వార్తలకు అద్భుతమైన శీర్షికలు పెట్టి ఎందరెందర్నో కదిలించారు. లక్ష్మణ రావుకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. లక్ష్మణరావు అంత్యక్రియలు బుధవారం (డిసెంబర్ 31) గోపన్నపల్లిలోని జర్నలిస్టు కాలనీలో జరగనున్నాయి.

టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణ రావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సంతాపం ప్రకటించింది. మూడున్నర దశాబ్దాలకు పైగా వివిధ ప్రముఖ పత్రికల్లో పని చేసిన లక్ష్మణ రావు పత్రికా రంగానికి, జర్నలిస్టులకు అందించిన సేవలు మరువలేనివని ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పేర్కొన్నారు.తెలుగు పత్రికా రంగం ఒక గొప్ప మార్గదర్శిని కోల్పోయిందని ఆయన కొనియాడుతూ, లక్ష్మణరావు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30**
వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం తిరుమల శ్రీవారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార ప్రవేశం చేసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వీరికి వేద పండితులు వేద ఆశీర్వదం అందించగా.. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిలల్లాలని వైకుంఠనాథుడిని ఎంపీ డా.కడియం కావ్య వేడుకున్నారు.

# నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగదు

» మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

» మంత్రిని కలిసిన తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30**
తెలంగాణలో గతంలో ఇచ్చిన మీడియా అక్రెడిటేషన్ కార్డుల కంటే అధికంగానే ఇస్తామని, నిజమైన జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని రాష్ట్ర సమాచార,పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అక్రిడిటేషన్ల జీవో 252 విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఏదైనా పొరపాట్లు ఉంటే త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశమై సవరిస్తామని అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ(టీజేఏ జేఏసీ) నాయకులు మంత్రి పొంగులేటిని కలిసి జీవో 252 సవరణతో పాటు జర్నలిస్టుల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మరో జీవో తెస్తామని అన్నారు. డెస్క్ లో పనిచేసే వారికి, ఫీల్డ్ లో పనిచేసే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలను అంచెలంచెలుగా అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252 మార్గదర్శకాలలోని అభ్యంతరాలను నోటిఫికేషన్‌కు ముందు సవరించాలని, చిన్న పత్రికలు, కేబుల్ ఛానెళ్లతో పాటు ఎంపానల్మెంట్ కాకుండా ఉన్న ఇతర పత్రికలకు సంబంధించిన ప్రతి జర్నలిస్టుకు వారి సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు.రెండు కార్డుల వ్యవస్థకు బదులుగా, డెస్క్ జర్నలిస్టులకు కూడా జర్నలిస్టుల మాదిరిగానే ఒకే అక్రిడిటేషన్ కార్డు వ్యవస్థను కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు 15 సంవత్సరాల సీనియారిటీ నిబంధన అసంబద్ధమని, ఈ నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని, ఇందుకు కోసం వెంటనే ఆయా విభాగాలకు అధికారిక ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించాలని,
60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ నెలకు రూ. పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిస్టులకు దేశవ్యాప్తంగా రైల్వే ఫ్రీ పాసులు కల్పించాలని,అదేవిధంగా జర్నలిస్టుల వాహనాలకు టోల్ గేట్ ఫీజు నుంచి మినహాయింపు సదుపాయం కల్పించాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని, కమీషనర్ ను కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్లు మామిడి సోమయ్య(టీడబ్ల్యూజేఎఫ్,కే.కోటేశ్వర్ రావు(ఏడబ్ల్యూజేఏ), అనంచిన్ని వెంకటేశ్వరరావు(టీజేఎస్ఎస్), పులిపలుపుల ఆనందం(ఐఎఫ్ డబ్ల్యూజే), రావికంటి శ్రీనివాస్ (డబ్ల్యూజేఐ), గౌటి రామకృష్ణ, రాణా ప్రతాప్, కీర్తి సంతోష్ రాజు తదితరులున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల,డిసెంబరు 30 తెలుగు వెలుగు**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయానికి సినీ, రాజకీయ ప్రముఖులు తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచి వైకుంఠ ద్వారాలు తెరుచుకోవడంతో పలువురు ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ శ్రీవారిని దర్శించుకున్నారు. ఇద్దరు కుమార్తెలు, మరికొంత మంది కుటుంబసభ్యులతో కలిసి సురేఖ ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు. ఏపీ మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్, ఏపీ అసెంబ్లీ స్పీకర్ అచ్చెన్నాయుడు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, దానం నాగేందర్, నటుడు నారా రోహిత తదితరులు కుటుంబ సమేతంగా వచ్చి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో మున్సిపల్, మేలో జిహెచ్ఎంసి ఎన్నికలు?



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30**
రాష్ట్రంలో మరోసారి ఎన్నికల నగారా మోగనుంది. ఈ మేరకు ఫిబ్రవరి 2026 లో నిజామాబాద్, మహబూబ్నగర్, కొత్తగూడెం, మంచిర్యాల, రామగుండం, కరీంనగర్ జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేసేలా ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మే చివరి నాటికి జిహెచ్ఎంసి, ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరపాలని చూస్తున్నట్లు సమాచారం. రిజర్వేషన్ల గెజిట్ వచ్చిన తర్వాత అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

తెలుగు-వెలుగు

బుధవారం డిసెంబర్ 31 2025

# శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారిని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, కుటుంబ సభ్యులు



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30

ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాణిపాకంలో వెలిసిన శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. వారు మంగళవారం రాత్రి చాలా విశేషమైన ముక్కోటి ఏకాదశి (పుత్రదా ఏకాదశి)రోజున సుప్రసిద్ధ వినాయక స్వామి ఆలయాన్ని సందర్శించారు. వద్దిరాజు కిషన్–శశిరేఖ, వద్దిరాజు దేవేందర్ –ఇందిర, వద్దిరాజు రవిచంద్ర –విజయలక్ష్మి, వద్దిరాజు వెంకటేశ్వర్లు– ఉమా మహేశ్వరి,శీలం సత్యనారాయణ–లక్ష్మి, డాక్టర్ జే.ఏన్.వెంకట్– సునీత,వద్దిరాజు శ్రీనివాస్ –శిల్ప,బోరిగం విజయ్– మాధవి, డాక్టర్ గంగుల గంగాభవాని,రౌతు కనకయ్య–సుధారాణి,ఈ.వెంకటేశ్వర్లు–వసంతలక్ష్మి,బోరిగం సోమయ్య– స్వరూపారాణి, వద్దిరాజు ప్రీతమ్,వద్దిరాజు నందన్,వద్దిరాజు సుశ్రుత్,వద్దిరాజు సాన్విత్,గంగుల సనవ్, గంగుల సౌరవ్,బోరిగం హార్దిత్య తదితరులు తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ రవిచంద్ర తదితరులను శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు, వినాయక స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి–ఎంపీ వద్దిరాజు

తెలంగాణ రాష్ట్రం,ప్రజలు పాడి పంటలు,శాంతి సౌభాగ్యాలతో చిరకాలం వర్ధిల్లాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీస్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారిని ప్రార్థించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ రవిచంద్ర వేడుకున్నారు.

# స్టూడెంట్ వెల్ నెస్ ప్రోగ్రాం తో వ్యక్తిత్వ వికాసం మెరుగుపడాలి

## » హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించే స్టూడెంట్ వెల్ నెస్ కార్యక్రమంతో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం మెరుగుపరిచే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అన్ని సంక్షేమ గురుకుల విద్యాలయాల్లోని విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే స్టూడెంట్ వెల్ నెస్ కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల, కళాశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు స్టూడెంట్ వెల్ నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో వ్యక్తిత్వ (మానసిక) వికాసాన్ని పెంపొందించే అంశాలను తెలియజేసేందుకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను బుధవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో వికాసాన్ని పెంపొందించేందుకు అధికారులు ప్రశ్నావళిని రూపొందించాలన్నారు. ఫ్రెండ్లీ టీచర్స్ ను ఓరియంటేషన్ ప్రోగ్రాం కోసం అధికారులు ఎంపిక చేయాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో విద్యార్థుల ప్రవర్తనారీతులపై అవగాహన ఉన్నవారిని ఓరియంటేషన్ ప్రోగ్రాం కు హాజరయ్యే విధంగా అధికారులు చూడాలన్నారు. స్టూడెంట్ వెల్ నెస్ పై శిక్షణ కార్యక్రమం జనవరి 5 వరకు జరుగుతుందన్నారు. ఐదో తేదీ నుండి అంతర్గతంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాస స్థాయిలను పెంపొందించుటకు తీసుకోవాల్సిన చర్యలపై, వారి వారి వ్యక్తిత్వ వికాసం మెరుగు పడిన అంశాలను మూల్యాంకనం చేసి భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీఐఈవో గోపాల్, విద్యా శాఖ సీఎంవో సుదర్శన్ రెడ్డి, డీడబ్ల్యూవో జయంతి, మైనారిటీ వెల్ఫేర్ అధికారి కె. ఏ. గౌస్ హైదర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంజెపీఎస్ డీసీవో ప్రసాద్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్, బీసీ అభివృద్ధి అధికారి నరసింహ స్వామి, డిసివో ఉమా మహేశ్వరి,వివిధ పాఠశాల కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా జియా మృతి

## కొన్ని రోజులుగా అస్వస్థతో ఆస్పత్రిలో చికిత్స

తెలుగు వెలుగు ఢాకా,డిసెంబరు 30

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్పీ అధినేత్రి ఖలీదా జియా(80) కన్నుమూశారు. గుండె, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ సోకడంతో నవంబర్ 23న ఢాకాలోని ఎవర్ కేర్ ఆస్పత్రిలో చేరారు. ఆమెకు న్యుమోనియా సోకినట్లు డాక్టర్లు నిర్ధరించారు. ఆ తర్వాత వేగంగా ఆమె ఆరోగ్యం క్షీణించింది. గుండె, కిడ్నీ, లివర్, డయాబెటిస్, ఊపిరితిత్తులు తదితర ఆరోగ్య సమస్యలు తీవ్రమయ్యాయి. దీంతో మంగళవారం ఉదయం 6 గంటలకు ఫజ్రు ప్రార్థనల తర్వాత ఆమె తుదిశ్వాస విడిచారు.ఖలీదా జియా బంగ్లాదేశ్ రాజకీయాలపై బలమైన ముద్ర వేశారు. ఆమె 1991 – 1996, 2001 – 2006 మధ్య పదేళ్లపాటు ప్రధానిగా పని చేశారు. బంగ్లాదేశ్‌లో కేర్ టేకర్ గవర్నమెంట్ వ్యవస్థను ఆమె తొలుత ప్రవేశపెట్టారు. అవినీతి కేసులో 2018 నుంచి 2020 వరకు జైల్లో గడిపారు. ఇటీవల ఆమె కుమారుడు తారిక్ రెహమాన్ 17 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టారు. మరో కుమారుడు అరాఫత్ రెహమాన్ కోకో కొన్నేళ్ల క్రితం మలేసియాలో కన్నుమూశారు. 1945లో వ్యాపారవేత్త సికందర్ కుటుంబంలో జన్మించిన ఖలీదాజియా.. 1960లో జియావుర్ రెహమాన్‌ను వివాహం చేసుకొన్నారు. బంగ్లా విమోచన యుద్ధంలో జియావుర్ పాక్‌పై తిరుగుబాటు చేసి యుద్ధంలో పాల్గొన్నారు. 1981లో ఆయన హత్య తర్వాత బీఎన్పీలో నాయకత్వ సంక్షోభం ఏర్పడింది. దీంతో ఖలిదా జియా పార్టీ పగ్గాలు చేపట్టారు.

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో..

## అంగరంగవైభవంగా 9వ రోజు పత్రీజీ ధ్యాన మహాయాగం..

### » ధ్యాన సాధనయే భక్తి యోగం– బ్రహ్మర్షి పితామహ పత్రీజీ






తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30

పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ వీడియో సందేశంలో భక్తి అనే అంశం గురించి ధ్యానులకు చక్కటి జ్ఞానాన్ని అందించారు. మీరాదేవికి కృష్ణుడి మీద భక్తి అని, సంగీతప్రియులకు సంగీతం పట్ల, ఆది శంకరాచార్యులకు ఆత్మజ్ఞానం మీద, గౌతమ బుద్ధుడికి ధ్యానం మీద , పిరమిడ మాస్టర్లకు ధ్యాన ప్రచారం మీద భక్తి అని తెలిపారు. భక్తి విశేషం అన్ని చోట్ల ఉందన్నారు. భక్తి అంటే సమర్పణ అని తెలియజేసారు. మన సొంత స్వరూపంతో అనుసంధానం కావడమే భక్తి అని వివరించారు. భక్తి అంటే మనగురించి మనం తెలుసుకోవడం, నేను అంటే ఏమిటీ, నా స్వస్వరూపం ఏమిటీ? దానికి ఎలా చేరుకోవాలని, తెలుసుకోవడం అని చెప్పారు. పీఎస్ఎస్ఎం కూడా ఇదే చెబుతుందన్నారు. ధ్యాన సాధనయే భక్తి యోగమని, ధ్యాన సాధన కాకుండా భక్తి యోగం ఎక్కడా లేదని స్పష్టం చేసారు. శ్రీకృష్ణుడు కూడ భగవద్గీతలో అర్జునుడితో నీతో నీవు గడుపు, యోగివికా, ధ్యాన సాధన చేయి అని బోధించారని చెప్పారు. పిరమిడ్ మాస్టర్లందరూ భక్తాగ్రసులన్నారు. అనాసాన సతి భక్తి యోగానికి దారి అని స్పష్టం చేసారు. ఎలాంటి భయంలేకుండా జీవించాలి– పరిణిత పత్రి.

ధ్యానులు ఎలాంటి భయంలేకుండా జీవించాలన్నారు బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ. ప్రతి పిరమిడ్ మాస్టర్ నిర్భయంగా జీవిస్తారని తెలిపారు. ధ్యానం చేసే వారు నిర్భయంగా ఉంటారన్నారు.గతం నుంచి భయం పుడుతుందని చెప్పారు. మనం సన్మార్గంలో నడుస్తున్నప్పుడు విశ్వం తోడుగావుంటుందని, దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. భయంతో ఒత్తిడి పెరిగి అనారోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు ఆధ్యాత్మికంగా ఎదిగితే భయంపోతోందని చెప్పారు. అదేవిధంగా ధ్యానసాధనతో భయాలను తొలిగిపోతాయన్నారు. ధ్యానం బాగా చేసి ఆత్మశక్తిని పెంచుకోవాలని సూచించారు. ప్రకృతికి వ్యతిరేకంగా వెళ్లకుండా, చట్టాలకు వ్యతిరేకంగా వెళ్లకుండా మంచి మార్గంలో నడిస్తే దేనికి, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసారు.

బ్రహ్మర్షి పత్రీజీ ధ్యానాన్ని అందరికీ చేరువచేసేందుకు ఎన్నో త్యాగాలు చేసారు – పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్ల హన్మంతరాజు బ్రహ్మర్షి పత్రీజీ కి కృతజ్ఞతగా ప్రతి ఒక్కరికీ ధ్యానం నేర్పించాలని ధ్యానులకు,పిరమిడ్ మాస్టర్లకు సూచించారు. పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్ల హన్మంతరాజు. బ్రహ్మర్షి పత్రీజీ ఎంతో త్యాగం చేసి జీవితాంతం కృషి చేసి అందరికీ ధ్యానం అందించారని కొనియాడారు. కొత్తవారికి ధ్యానం నేర్పించి, పిరమిడ్ నిర్మాణం చేస్తున్నవారికి సహాయం చేసి, బ్రహ్మర్షి పత్రీజీకి కృతజ్ఞత తెలియజేయాలని కోరారు. ధ్యానం, సేవ రెండు ముఖ్యమైనవే అని స్పష్టం చేసారు. పత్రీజీ ధ్యాన మహాయాగం విజయవంతం చేసేందుకు హైదరాబాద్, భాగ్యనగర్ ట్రస్ట్ సభ్యులు గత కొద్ది నెలలుగా కఠోర శ్రమ చేస్తున్నారని ప్రశంసించారు.ఇంత గొప్ప కార్యక్రమానికి అన్నీ విధాలుగా చేయూత ఇవ్వాలని ధ్యానులను కోరారు. అన్నదానానికి మించిందిలేదని, అందరూ అన్నదానానికి తమ వంతు సహాయం అందించాలన్నారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయాలైన ధ్యానజగత్, శాకాహారజగత్, పిరమిడ్ జగత్ ల కోసం ప్రతి ధ్యాని విశేష కృషి చేయాలని కోరారు.

# వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంది

### » రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30

రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికాబద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని, పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని పెద్దపల్లి, నల్గొండ, జనగామ, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలను ఎంపిక చేసి మొదటగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా జిల్లాలలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని, యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్ ఫోర్స్ బృందాన్ని నియమించి, యూరియా తప్పు త్రోవ పట్టకుండా పర్యవేక్షించాలని తెలిపారు. యూరియా పంపిణీ సమయంలో పట్టాదారు పాసుపుస్తకం లో నమోదైన భూ విస్తీర్ణం ప్రకారం అవసరమైన యూరియా సంబంధిత రైతుకు అందించాలని, అవసరానికి మించి యూరియా పంపిణీ చేయవద్దని సూచించారు.

వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, యూరియా యాప్ ద్వారా ఆన్ లైన్ మాత్రమే కాకుండా ఆఫ్ లైన్ లో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా పంపిణీ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ యూరియా పంపిణీ కేంద్రంలో బయట తప్పనిసరిగా కనీసం 3 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా బుకింగ్ మొబైల్ యాప్ 10 రోజులలో అమలు చేయడం జరుగుతుందని, యాప్ కు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ప్రతి యూరియా పంపిణీ కేంద్రంలో ప్రదర్శించాలని తెలిపారు. పంపిణీ కేంద్రంలో యూరియా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, యూరియా కొరకు వచ్చిన రైతు తిరిగి వెళ్ళకుండా నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి రోజు రైతులకు పంపిణీ చేసిన వివరాలతో పాటు మిగిలి ఉన్న నిల్వలను పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. యూరియా పంపిణీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని, యూరియా పంపిణీ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాగు కొరకు యూరియా పంపిణీ చేయాలని, టి – పాస్ లో వివరాలు స్పష్టంగా ఉండాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కలుపుకుని జిల్లాలోని దుకాణాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

### » మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 30

జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.

మంగళవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.

ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు.

వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్వారి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం

జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

**తెలుగు వెలుగు : జనగాం జిల్లా**



జనగామ మండలంలోని చౌడారం గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 10 లో గల ప్రభుత్వ భూమిని గత 30 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు నాటి ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగింది ఆ యొక్క భూమిని ఆ పేద రైతులు దున్నుకుంటున్న క్రమంలో పక్క గ్రామమైన చిటాకోదూర్ గ్రామానికి చెందిన దివంగత కొత్త కేశవరెడ్డి ని బెదిరించి భయభ్రాతనకు గురిచేసి ఆర్థిక స్థితిగతులను ఆసరా ఏమైనట్లుగా దొంగ కాగితాలు సృష్టించి ఆ యొక్క భూమిని తన ఆధీనంలోకి తీసుకుని దున్నుకొని సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు రాను రాను రోజులు గడిచినవి మొన్నటికి మొన్న పది సంవత్సరాల క్రితం మనవడు అయిన చిటాకోదూర్ మాజీ సర్పంచ్ కొత్త దీపక్ రెడ్డి ఆ యొక్క భూమిని చదును చేసుకుంటూ ఉంటున్న క్రమంలో ఆ యొక్క చౌడారం గ్రామానికి చెందిన పేద రైతులు అయ్యా మా భూమి మీ తాతగారు మా వద్ద గుంజుకున్నారని మా భూమిని మీకు తోచినంత ఇచ్చి సహాయం చేయవలసిందిగా కాళ్ల వేలపడి బదిలాడినప్పటికీ ఇంటికి రండి మాట్లాడదామని రప్పించి తను పెంచుకుంటున్న ఇంటి కుక్కలను గేట్లు దగ్గర వేసి వదిలిపెట్టి పేద రైతులను భయభ్రాతులకు గురిచేసిన సంఘటన ఉన్నట్లు సమాచారం అయ్యా సంబంధిత అధికారులు మరియు వివిధ పార్టీల రాజకీయ నాయకులారా మా యొక్క బాధలను మా దళిత పేద రైతుల గాధను ఒక్కసారి ఆలోచించండి దయచేసి మా భూమిని మాకు ఇప్పించండి అంటూ కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చెయ్యడం జరిగింది ఫిర్యాదు స్వీకరించిన కలెక్టర్ త్వరి తగతిన విచారణ జరిపి ఆ యొక్క భూమి సంబంధించిన సమాచారం ఇవ్వాలని సంబంధిత అధికారులకు కోరడం జరిగింది

# శామీర్‌పేట చెరువు లో సర్వ చిరంజీవి మృతదేహం లభ్యం

**గజ్వేల్ డిసెంబర్ 30, తెలుగు వెలుగు**



శామీర్‌పేట కట్ట మైసమ్మ చెరువులో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ఈ నేల 24,న సాయంత్రం సుమారు 5.00 గంటల సమయంలో సిద్దిపేట జిల్లా, గజ్వేల్ నివాసి అయిన సర్వ చిరంజీవి, తండ్రి జనార్ధన్,( 45) కులం వైశ్య, వృత్తి ఇంటర్నెట్ షాపు, అను వ్యక్తి గోవాకు వెళ్తున్నానని తన భార్యకు చెప్పి గజ్వేల్ లోని తన ఇంటి నుండి వెళ్లినాడు. తదనంతరం, ఈ నెల 27.న చిరంజీవి మొబైల్ నంబర్‌కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో, అతని ఆచూకీ కోసం వెతికినప్పటికీ సమాచారం లభించలేదు. దీంతో, ఈ నేల 27.న గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయబడినది. ఈ క్రమంలో, మంగళవారం న మధ్యాహ్నం సుమారు 2.00 గంటల సమయంలో షామీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్ట మైసమ్మ చెరువులో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కనిపించడంతో షామిర్పెట్ పోలీసు వారు ఈ విషయాన్ని చిరంజీవి అల్లుడు అయిన మహంకాళి ఉదయ్ కుమార్‌కు సమాచారం ఇవ్వగా అతను సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతదేహం తన మామ అయిన సర్వ చిరంజీవిదిగా గుర్తించడమైనది. ప్రాథమిక విచారణలో ఆర్థిక కారణాలు లేదా ఇతర కారణాల వల్ల మనస్తాపానికి గురై మృతి చెందివుండవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ఈ సంఘటనపై షామీర్పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, చట్టప్రకారం దర్యాప్తు కొనసాగించబడుతోంది.



# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

**గజ్వేల్ డిసెంబర్ 30, తెలుగు వెలుగు**



మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని దాతర్ పల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ దివ్య రాజకుమార్,బారు నాగలక్ష్మీ అరవింద్, అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దాతర్ పల్లి గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల నివారణ మందును తప్పకుండా వేయించాలని గ్రామ సర్పంచ్ దివ్య రాజకుమార్,అన్నారు. మంగళవారం పశువైద్య, పశు సంవర్ధకశాఖ రిమ్మన్నగూడ పశువైద్యాధికారి డాక్టర్ వినయ్, సిబ్బంది జే. శ్రీవాణి, చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా, ముందే పశు వైద్యాధికారుల సలహాలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో దాతర్ పల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ దివ్య రాజకుమార్,బారు నాగలక్ష్మీ అరవింద్, వార్డు సభ్యులు కంటే యాదగిరి కళ్యాణి నాగరాణి రైతులు బీడా స్వామి కనకయ్య యాదయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## జాతీయ స్థాయి క్రీడాకారినికి అభినందనలు



**గజ్వేల్ డిసెంబర్ 30, తెలుగు వెలుగు**

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల గజ్వేల్ లో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న అజ్మీరా కావ్య డిసెంబర్ మొదటి వారంలో సిరిసిల్లలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ ఛాంపియన్షిప్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయి ఈనెల 16వ తారీకు నుండి 21వ తారీకు వరకు రాజస్థాన్లోని పిలానీలో జరిగినటువంటి 49వ జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న అజ్మీర కావ్య ను మరియు ఫిజికల్ డైరెక్టర్ మంతెన సమ్మయ్య గారిని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జ్యోతిర్మయి మరియు అధ్యాపక సిబ్బంది అభినందించారు అదేవిధంగా జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఏ రవికుమార్ జాతీయ వాలీబాల్ ప్లేయర్ కానిస్టేబుల్ పి సంతోష్ అభినందించారు

# షాపూర్‌నగర్‌లో రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**– ఆకలి కారణంగానే ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని భావన – పోలీసులు కేసు నమోదు**



**జీడిమెట్ల, డిసెంబర్ 30 తెలుగు వెలుగు**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సీ.ఎం.ఆర్. పాఠశాల గేట్ సమీప రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు చట్టపరంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఘటన వివరాల ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ సంస్థలో జెసీబీ డ్రైవర్‌గా పని చేస్తున్న దర్శనల మహేష్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, డిసెంబర్ 27వ తేదీ మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో షాపూర్‌నగర్ పరిధిలోని ఆర్.ఎస్. బ్రదర్స్ ఎదుట ఉన్న సీ.ఎం.ఆర్. పాఠశాల గేట్ సమీప రహదారిపై సుమారు 30 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అత్యవసర వైద్య సేవలకు సమాచారం ఇవ్వగా, అక్కడికి చేరుకున్న సిబ్బంది ఆ వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించారు.

అయితే మరుసటి రోజు అనగా డిసెంబర్ 28వ తేదీ ఉదయం సుమారు 6 గంటల 30 నిమిషాల సమయంలో విధులకు వెళ్తున్న సమయంలో, అదే వ్యక్తి మళ్లీ అదే ప్రాంతంలోని రహదారిపై పడి ఉన్నట్లు ఫిర్యాదుదారు గమనించారు. దగ్గరగా పరిశీలించగా, అతను అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. వెంటనే పోలీసు అత్యవసర సేవలకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడి మరణం పట్ల తనకు ఎలాంటి అనుమానాలు లేవని, ఆకలి లేదా అనారోగ్య కారణాల వల్లే అతను ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మృతుడి గుర్తింపు కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, మృతదేహాన్ని వైద్య పరీక్షలకు పంపించిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# పల్లెల్లో మళ్లీ మొదలైన రాజకీయ వేడి..!

**తెలంగాణ ప్రతినిధి డిసెంబర్ 30 తెలుగు వెలుగు**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసి కొత్త పాలకవర్గాలు కొలువుదీరిన వేళ, పల్లెల్లో ఇప్పుడు 'కో–ఆప్షన్' సభ్యుల ఎంపిక చర్చనీయాంశంగా మారింది.పంచాయతీ పాలనలో భాగస్వామ్యం వహించే ముగ్గురు కో –ఆప్షన్ సభ్యుల ఎంపికపై అందరి కన్ను పడింది. వార్డు సభ్యులతో సమానమైన ప్రోటోకాల్, గౌరవం ఉండటంతో ఈ పదవుల కోసం స్థానిక నాయకుల వద్ద భారీగా పైరవీలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై ప్రత్యేక కథనం.. పల్లె పాలనలో కీలక ఘట్టమైన పంచాయతీ ఎన్నికల కోలాహలం ముగిసింది. సర్పంచులు, ఉప సర్పంచులు తమ బాధ్యతలను స్వీకరించి అభివృద్ధి బాట పట్టారు. అయితే ఇప్పుడు గ్రామాల్లో రెండో విడత రాజకీయ వేడి మొదలైంది. అదే 'కో–ఆప్షన్' సభ్యుల నియామకం. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో ముగ్గురు సభ్యులను కో–ఆప్షన్ పద్ధతిలో ఎంపిక చేయాల్సి ఉండటంతో ఆ పదవుల కోసం ఆశావహులు రంగంలోకి దిగారు.

**» హోదా ఉంది.. కానీ ఓటు హక్కు లేదు!**



కో–ఆప్షన్ సభ్యులకు గ్రామ సభల్లో, పంచాయతీ సమావేశాల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. వార్డు సభ్యులతో సమానంగా వీరికి అధికారాలు, ప్రోటోకాల్ ఉంటుంది. గ్రామ అభివృద్ధికి సంబంధించి వీరు ఇచ్చే సలహాలు, సూచనలకు ప్రాధాన్యత ఉంటుంది. అయితే ఒక ముఖ్యమైన నిబంధన ఏమిటంటే.. వీరు సమావేశాలకు హాజరై చర్చల్లో పాల్గొనవచ్చు కానీ, ఏదైనా అంశంపై తీర్మానం చేసేటప్పుడు ఓటు వేసే హక్కు వీరికి ఉండదు. కేవలం సలహాదారులుగా మాత్రమే వీరి పాత్ర పరిమితం. సాధారణంగా మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లలో మైనారిటీలకు కో–ఆప్షన్ పదవులు దక్కుతాయి. కానీ గ్రామ పంచాయతీల్లో నిబంధనలు భిన్నంగా ఉన్నాయి. ఆ ముగ్గురు సభ్యులు ఈ క్రింది వర్గాల నుంచి ఉండాలి. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిని ఎంపిక చేయాలి. మహిళా సంఘాల బలోపేతం కోసం, మహిళా సాధికారత ప్రతినిధిగా ఆమెకు ఒక స్థానం దక్కుతుంది. ప్రభుత్వ కార్యకలాపాలు, జీవోలు, పాలనా పరమైన అంశాలపై పట్టు ఉన్న ఒక విశ్రాంత ఉద్యోగిని సభ్యుడిగా ఎంపిక చేయాలి. దీనివల్ల పంచాయతీ నిర్ణయాల్లో చట్టపరమైన ఇబ్బందులు లేకుండా చూసే అవకాశం ఉంటుంది. గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయితీ కి భూమిని దానం చేసిన వారు, భారీగా విరాళాలు ఇచ్చిన దాతలు లేదా గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఎన్ఆర్ఐలకు ఈ మూడవ స్థానాన్ని కేటాయించాలి.

**» పైరవీల్లో ఆశావహులు..**

ఈ పదవుల ఎంపికలో స్థానిక సర్పంచ్ మరియు ఎమ్మెల్యేల నిర్ణయం కీలకం కావడంతో ఆశావహులు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తున్నారు. వార్డు సభ్యులుగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన వారు. ఎన్నికల్లో సర్పంచ్ విజయం కోసం ఆర్థికంగా, అంగబలంతో సహకరించిన అనుచరులు, పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు, వీరంతా తమకు ఎలాగైనా ఈ గౌరవప్రదమైన పదవిని కట్టబెట్టాలని నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై రచ్చబండల వద్ద జోరుగా బెట్టింగ్‌లు, చర్చలు సాగుతున్నాయి.

**» త్వరలో అధికారిక ఉత్తర్వులు?**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరలోనే ఈ నియామక ప్రక్రియ పూర్తి కానుంది. పంచాయతీ నిధులను వినియోగించడం, అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడంలో ఈ ముగ్గురు సభ్యుల పాత్ర కీలకం కానుంది. ఎంపికైన వారు గ్రామాభివృద్ధికి తోడ్పడతారా లేక కేవలం రాజకీయ పునరావాసంగా ఈ పదవులు మిగిలిపోతాయా అనేది వేచి చూడాలి.

# తెలంగాణ జర్నలిస్టు జేఏసీ రాష్ట్ర కో కోఆర్డినేటర్ గా కీర్తి సంతోష్ రాజ్ నియామకం

**హైదరాబాద్ ప్రతినిధి తెలుగు వెలుగు**

తెలంగాణ జర్నలిస్టు జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్లుగా రాష్ట్ర వ్యాప్తంగా 33 మందిని నియమించింది. హైదరాబాద్ ప్రాంతం నుంచి కీర్తి సంతోష్ రాజ్ ను నియమిస్తున్నట్టు తెలంగాణ జర్నలిస్టు జేఏసీ ప్రకటించింది. ఈ సందర్భంగా కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి కత్తి మీద సామ లాంటిదని వార్తలు రాయాలంటే అధికారులకు, రాజకీయ నాయకులకు జేజేలు కొట్టి రాస్తే వార్త ఆనంద పడతారని, వాళ్లు చేసే అన్యాయాలు అక్రమాలపై ప్రశ్నిస్తే నోటికొచ్చినట్టు మాట్లాడతారని తప్పుడు కేసులు పెడతారని అలాంటి పత్రిక రంగంలో పనిచేస్తున్న పాత్రికేయ మిత్రుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రశ్నించే గొంతుకగా పాత్రికేయుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలబడతానని, పాత్రికేయ కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం, ఉచిత విద్యను అందించాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో పత్రికా విలేకరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం




ఇన్సూరెన్స్ ని ప్రవేశపెట్టాలని, జర్నలిస్టులపై జరిగే దాడులకు ప్రత్యేక చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీసుకురావాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్లో ఉచిత ప్రయాణాన్ని కొనసాగించే విధంగా ప్రోత్సహించాలని, టోల్ టాక్స్ ల వద్ద జర్నలిస్టులకు మినహాయింపు ఇవ్వాలని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన జీవోను అమలు చేయాలని అక్రిడేషన్ విషయంలో ప్రభుత్వం జర్నలిస్టు యూనియన్ నాయకుల సూచనలు తీసుకోవాలని ఎవరో కొంతమంది చెప్పినంత మాత్రాన జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దని, వార్తా సేకరణలో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం తప్పనిసరిగా అక్రిడేషన్ కార్డును ఇవ్వాలని, అక్రిడేషన్ లో కోత విధించొద్దని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పార్టీ కార్యకర్తల కంటే జర్నలిస్టులే తీసుకువెళ్తారని అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూడాలని ఈ సందర్భంగా కీర్తి సంతోష్ రాజ్ అన్నారు.

# నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగదు –మంత్రి పొంగులేటి శ్రీ నివాసరెడ్డి

**– తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జర్నలిస్టు సంఘాల జేఏసీ)కి హామీ**

**తెలంగాణ ప్రతినిధి తెలుగు వెలుగు**

గతంలో ఇచ్చిన అక్రెడిటేషన్ కార్డుల కంటే అధికంగా ఇస్తామని, నిజమైన జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి చిన్న అన్యాయం జరగనివ్వబోమని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను కలిసిన జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో జర్నలిస్టు సంఘాల జేఏసీ నాయకులతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, అందరి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని మరో జీవో తెస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. డెస్క్ పనిచేసే వారికి, ఫీల్డ్ లో పనిచేసే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలను అంచెలంచెలుగా అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మంత్రిని కలిసిన జేఏసీ కన్వీనర్లు కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని




GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT :: HYDERABAD

From,
The Spl. Commissioner,
Information & Public Relations Dept.,
A.C. Guards, Hyderabad.

To,
All the DMAC Chairmen &
District Collectors,
Telangana State.

Letter No. 002491/MR/2024, date:30.12.2025.

Sir,

Sub:- I&PR Dept., - Media Relations Section - Extension of the validity period of the existing State and District Journalists accreditation cards from 01.01.2026 for a period of (2) months i.e from 01.01.2026 to 28.02.2026 - Reg.

Ref:- Memo No.0033 /I&PR/2025, dt. 30.12.2025 from the E.O. Special Secretary to Government.

***

I am to inform that the validity of accreditation cards issued to the working journalists is going to expire on 31.12.2025.

The I&PR department shall issue notification inviting working journalists to apply online for issuing the accreditation cards shortly.

In the meantime to avoid inconvenience for the working journalists, the validity of accreditation cards is being extended for a period of (2) months i.e. upto 28.02.2026.

Therefore, I request you to extend the validity period of the existing district journalist accreditation cards from 01.01.2026 for a period of (2) months i.e. upto 28.02.2026.

Yours Faithfully
Sd/- CH. Priyanka
Spl. Commissioner

Copy to
The Chairman, Media Academy of Telangana State.
The Regional Joint Director, Multi Zone-I & Multi Zone-II.
All the DPRO's in the State for information and necessary action.

// F.B.O. //

వెంకటేశ్వరరావు, మామిడి సోమయ్య, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, గౌటి రామకృష్ణ, రాణా ప్రతాప్, కీర్తి సంతోష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**బాక్స్:**

**జేఏసీ డిమాండ్స్**

1). రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252 మార్గదర్శకాలలోని అభ్యంతరాలను నోటిఫికేషన్‌కు ముందు సవరించాలి.

2) చిన్న వార్తాపత్రికలు, కేబుల్ ఛానెళ్లు మరియు %వీ%–ఛానల్ కాకుండా ఇతర వార్తాపత్రికలకు, ప్రతి జర్నలిస్టుకు వారి సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి.

3). రెండు కార్డుల వ్యవస్థకు బదులుగా, డెస్క్ జర్నలిస్టులు కూడా అన్ని జర్నలిస్టుల మాదిరిగానే ఒకే అక్రిడిటేషన్ కార్డు వ్యవస్థను కొనసాగించాలి.

4). తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయింది. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు 15 సంవత్సరాల సీనియారిటీ నిబంధన అసంబద్ధం. దానిని తొలగించాలి.

6). కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి.

7) తెల్ల రేషన్ కార్డులను వెంటనే అందించాలి.

8). జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత విద్య మరియు ఉచిత వైద్యం వెంటనే అందించాలని సంబంధిత విభాగాలకు అధికారిక ఆదేశాలు జారీ చేయాలి.

9). జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యాలు కల్పించాలి.

10). 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ నెలకు రూ. 12,000 పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి.

11)జర్నలిస్టులకు దేశవ్యాప్తంగా రైల్వే ఫ్రీ పాసులు కల్పించాలి.

12)దేశవ్యాప్తంగావెహికల్ టోల్గేట్ సౌకర్యం కల్పించాలి

# అక్షరాల నుంచి ఆత్మవిశ్వాసం వరకూ

# - నా కలం నడిపిన బాట

ఒక్కోసారి వెనక్కి తిరిగి చూసుకుంటే, ఆనందం మళ్లీ మళ్లీ మన వెంట నడుస్తున్నట్టు అనిపిస్తుంది. చిన్ననాటి చదువు రోజుల జ్ఞాపకాలు, తొలి ప్రయత్నాల తడబాటు, మొదటి విజయం ఇచ్చిన ధైర్యంఅన్నీ కలసి ఒక జీవన ప్రయాణంగా మదిలో నిలుస్తాయి. అలా చూసుకుంటే, 1994లోనే నా కలానికి నేను స్నేహం చేశానని ఇప్పుడు అనిపిస్తుంది. అప్పట్లో పత్రికలో ఒక చిన్న శీర్షిక కింద నా రచన మొదటిసారిగా అచ్చు అయిన క్షణమే, నాకు తెలియకుండానే నా జీవితానికి ఒక కొత్త మలుపు మొదలైంది. ఆ పత్రికా ముఖం ద్వారానే నేను పాఠకులతో పరిచయం అయ్యాను. ఉత్తర ప్రత్యుత్తరాలు మొదలయ్యాయి. మాటల ద్వారా కాకుండా అక్షరాల ద్వారా ఏర్పడిన ఆ పరిచయాలు, క్రమంగా ఒక వంతెనగా మారాయి. విజయవాడ వాసి అయిన ఒక పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగరీత్యా సిరిసిల్ల అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలకు నియమితులై వచ్చిన సందర్భం ఇప్పటికీ నా మదిలో చెరిగిపోని జ్ఞాపకం. సిరిసిల్ల పాత బస్టాండ్ దగ్గర నాలుగో సందులో ఉన్న మా ఇంటికి నేరుగా వచ్చి "కిరణ్ కుమార్ ఉన్నారా?" అని అడిగిన ఆ క్షణం, అక్షరాల పరిచయం మనిషిగా మారిన మొదటి అనుభూతి. ఆ తర్వాత పుట్టిన ముచ్చట్లు, ఆలోచనలు, చర్చలు నా రచనా ప్రయాణానికి లోపలి బలాన్ని ఇచ్చాయి.

డిగ్రీ చదువుతున్న రోజుల్లో "భారతీయ వస్త్ర పరిశ్రమ %-% సిరిసిల్ల వస్త్ర సంస్థకు ప్రత్యేక సందర్భం" అనే అంశంపై ముప్పై రోజుల్లోనే ఒక ప్రాజెక్టు రిపోర్టు సిద్ధం చేయడం నాకు ప్రత్యేక అనుభవం. తోటి విద్యార్థులందరికంటే ముందుగా పని పూర్తి చేసి అధ్యాపకుల ప్రశంసలు అందుకోవడం నా లోపలి ధైర్యాన్ని పెంచింది. నా కలానికి పడిన మొదటి విజయ ముద్ర అదే అని నేను నమ్ముతాను.

కాలక్రమంలో కథ, కవిత, వ్యాసం, విమర్శఈ నాలుగు విభాగాల్లోనూ నా రచనలు రూపుదిద్దుకున్నాయి. ఇంతవరకు నా రచనలు వందకు పైగా పత్రికల్లో అనేకంగా అచ్చు అయ్యాయి. ప్రతి ప్రచురణ ఒక కొత్త బాధ్యతను గుర్తుచేసింది.

2019లో విశాలాక్షి మాసపత్రికలో ప్రచురితమైన "అనుబంధం" కథ నా సాహిత్య ప్రయాణంలో ఒక కీలక అడుగు. అదే కథ ఆధారంగా రూపొందిన "ఓ తండ్రి తీర్పు" అనే కథకు, ఐదు నంది అవార్డులు అందుకున్న ప్రముఖ దర్శకుడు గాధంశెట్టి ఉమామహేశ్వరరావు దర్శకత్వం వహించి లఘు చిత్రంగా రూపొందించారు. ఆ చిత్రం అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో గుర్తింపు పొందింది. అక్షరాల నుంచి తెరవరకూ సాగిన ఈ ప్రయాణం నా కలానికి ఒక బలమైన ధృవీకారంగా నిలిచింది.

సాహిత్యం నన్ను దేశ సరిహద్దులు దాటించి ప్రపంచ వేదికల వరకు



తీసుకెళ్లింది. దక్షిణ కొరియా సియోల్, జపాన్‌లోని క్యూషన్ విశ్వవిద్యాలయం పరిసరాల్లో జరిగిన ప్రపంచ శాంతి శిఖరాగ్ర సదస్సుల్లో భారతదేశం తరపున పాల్గొనడం, అంతర్జాతీయ ప్రశంసాపత్రాలు అందుకోవడయ ఒక గ్రామీణ బాటలో మొదలైన నా కల ఒకనాడు ప్రపంచస్థాయికి చేరుతుందన్న నమ్మకాన్ని మరింత బలపరిచాయి. శ్రీలంక ప్రతినిధులచే గ్లోబల్ హ్యూమన్ ఎక్సలెన్స్ అవార్డు, కెన్యా ప్రతినిధులచే సత్కారం, అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డు ఇవి నా రచనకు వచ్చిన గౌరవాలుగా నేను భావిస్తాను.

దేశంలోనూ పలు సాహిత్య పురస్కారాలు నా ప్రయాణానికి తోడయ్యాయి. రవీంద్రనాథ్ ఠాగూర్ ఎక్సలెన్స్ అవార్డు, వివిధ సాహితీ సంస్థల పురస్కారాలుఇవి నన్ను మరింతగా రాయమని ప్రోత్సహించాయి.

2025 సంవత్సరంలో అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం వారు ప్రదానం చేసిన "డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య తొలి పురస్కారం" నా జీవితంలో ఒక తీపి జ్ఞాపకంగా మిగిలింది. అది ఎప్పటికీ మర్చిపోలేని గుర్తు. నా మొత్తం సాహిత్య సాధనకు వచ్చిన గుర్తింపుగా ఆ పురస్కారాన్ని నేను హృదయపూర్వకంగా స్వీకరించాను.

నేటి కాలంలో పుస్తకాలు ఎక్కువగా వెలువడుతున్నాయి. చాలామంది తమ పుస్తకాలను స్వయంగా ముద్రించుకుంటున్నారు. కానీ ఒక రచన పత్రికలో అచ్చు కావడం మాత్రం ప్రత్యేకం. సంపాదకుల పరిశీలన, పాఠకుల ఆమోదంఈ రెండు కలిసినప్పుడే అది స్థానం పొందుతుంది. అదే రచయితకు నిజమైన ధృవీకారం.

నా మొదటి పుస్తకం "చైతన్య స్ఫూర్తి %-% చిటికెన వ్యాసాలు" నా సాహిత్య ప్రయాణానికి పునాది. సామాజిక, సాహిత్య అంశాలపై బాధ్యతతో రాసిన వ్యాసాల సమాహారం అది.

"ఎగురుతోంది ఎగురుతోంది మువ్వన్నెల జెండా" అనే నా దేశభక్తి గేయాన్ని పాఠశాలల్లో పిల్లలు పాడుతున్నారని తెలిసినప్పుడు, నా కలం నిజంగా ప్రజల గుండెల్లోకి చేరిందన్న ఆనందం కలిగింది.

సేవ అంటే పెద్ద ఖర్చులు కాదని నేను నమ్ముతాను. ఒక గ్లాసు నీళ్ళు, ఒక గరిటె అన్నయిమనసుతో ఇచ్చిన చిన్న సహాయమే గొప్ప సేవ. అదే భావన నా రచనలకు కూడా మూలం. స్వచ్ఛమైన సేవే మానవత్వానికి పునాది.

కవి, రచయిత సమాజంలో వెలితిని పూరించేవాడు. అతని కలం ఆలోచనను రేపుతుంది, మనిషిని నిలదీస్తుంది. బాధ నుంచి శాంతి వరకు, మానవత్వం నుంచి మార్పు వరకుతన దృష్టిలో ఉన్న నిజాన్ని అక్షరాల ద్వారా వెలుగులోకి తెస్తాడు.

2025 సంవత్సరం ముగింపున నిల్చుని నా సాహిత్య ప్రయాణాన్ని వెనక్కి చూసుకుంటే, గర్వం కంటే కృతజ్ఞతే ఎక్కువగా అనిపిస్తుంది. కలం నన్ను మలిచింది, నేను కలాన్ని మలిచాను. ఈ ప్రయాణం ఇంకా కొనసాగాలి. నా రేపటి రచనలు ఇంకా లోతుగా, ఇంకా ప్రజల జీవితాలకు చేరువగా ఉండాలని కోరుకుంటున్నాను.

నా తొలి అడుగు"చైతన్య స్ఫూర్తి."
అదే నా కొత్త జన్మ.
అదే నా కొనసాగుతున్న మార్గం.

చిటికెన కిరణ్ కుమార్

# మన ఆలోచన సాధన సమితి (MASS)

**శిక్షణా శిబిరం**
**తేదీ: 07 జనవరి 2026 రాత్రి నుండి 9వ తేదీ సాయంత్రం వరకు పద్మశాలి భవన్,యాదగిరిగుట్ట.**

**- శిక్షార్థులకు సూచనలు.**

» రాష్ట్ర బాధ్యులందరికీ 2 రోజులు శిక్షణ ఉంటుంది.
» యాదగిరిగుట్ట పద్మశాలి భవన్ కు రాత్రి 8 గంటల వరకు చేరుకోవాలి.
» 2 రోజులకు సరిపడే నిత్యం వేసుకునే మీ బట్టలు తెచ్చుకోవాలి.
» ఉదాహరణకు టవల్, లుంగీ, షాట్లు, డ్రెస్సులు మరియు యోగకు అనుకూలంగా ఉండే దుస్తులు తప్పనిసరిగా తెచ్చుకోవాలి.
» టూత్ పేస్టు, పౌడరు, టూత్ బ్రష్, స్నానం సబ్బు, బట్టల సబ్బులు తెచ్చుకోవాలి.
» మీకు అవసరమయ్యే రోజు వారి మందులు వెంట తెచ్చుకోవాలి.
» జనవరి నెల కాబట్టి చలి ఎక్కువగా ఉంటుంది కాబట్టి వెచ్చని బట్టలు స్వెటర్, తల టోపీ, చేతుల గ్లౌజులు, కాళ్లకు సాక్స్, తప్పనిసరిగా ఉంచుకోవాలి.
» ఏదైనా విషయాలు రాసుకోవడానికి తమ వ్యక్తిగత డైరీ ని వెంట పెట్టుకోవాలి.
» డబ్బులు ఎక్కువగా వెంబడి పెట్టుకోకూడదు.
» ముఖ్యమైన కార్డ్స్ తమ వెంట ఉంచుకోకూడదు.
» శిబిరంకు వచ్చే శిక్షణార్థులు శిబిరం కు ఎలా చేరుకుంటారో ముందుగానే తెలియజేయాలి.
» శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా తెల్లచొక్క గాని, తెల్ల టీ షర్ట్ గాని, తెల్ల కుర్తా గాని వెంట తెచ్చుకోగలరు.

**శిబిర సంచాలకులు**
**నేరేళ్ల దేవేంద్ర**
**9397892624**
**గుండ్ల ఆంజనేయులు**
**9391567668**
**మునగాల మురళి**
**7093308179**

# సర్పంచ్‌ఉప సర్పంచ్కు ప్రభుత్వం కఠిన హెచ్చరికలి జాయింట్ చెక్..

» పవర్ దుర్వినియోగమైతే పదవి ఊడటమే కాదు జైలు శిక్ష తప్పదు!..
» జాయింట్ చెక్ పవర్ ప్రాముఖ్యత

**తెలంగాణ బ్యూరో డిసెంబర్ 30 తెలుగు వెలుగు**
గ్రామ పంచాయతీ నిధుల నిర్వహణలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఉమ్మడి సంతకం కీలకమైన భద్రతా వ్యవస్థగా ప్రభుత్వం పేర్కొంది. అభివృద్ధి పనుల కోసం వెచ్చించే ప్రతి రూపాయికి వీరిద్దరి ఆమోదం తప్పనిసరి. అయితే వ్యక్తిగత, రాజకీయ విభేదాల కారణంగా చెక్ పవర్ను అడ్డుకోవడం గ్రామాభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తోందని అధికారులు




ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారదర్శకతతోనే చట్టపరమైన రక్షణ గ్రామ పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన ప్రతి నిర్ణయం తప్పనిసరిగా గ్రామసభ తీర్మానం ద్వారానే జరగాలని ఆదేశించారు. నగదు లావాదేవీలకు బదులుగా ఆన్లైన్ చెల్లింపులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఖర్చుల వివరాలను సమయానుకూలంగా రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా ఆడిట్ తనిఖీల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. పారదర్శకత పాటిస్తేనే ప్రజా ప్రతినిధులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని హెచ్చరించారు. లిఅధికార దుర్వినియోగానికి కఠిన శిక్షలు ప్రజాధనాన్ని వ్యక్తిగత అవసరాలకు వాడటం, పనులు పూర్తికాకుండానే బిల్లులు డ్రా చేయడం, తప్పుడు లెక్కలు చూపడం, సంతకాలు ఫోర్జరీ

# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా..

## » ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల

**బ్యూరో డిసెంబర్ 30 తెలుగు వెలుగు**
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం డిసెంబర్ 29 (సోమవారం) 2025న ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లకు ఈ ప్రక్రియ వర్తించనుంది. ఎన్నికల సంఘం అధికారులు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా (01.10.2025 నాటి డేటా) ఆధారంగా మున్సిపల్ వార్డుల వారీగా ఫోటోలతో




కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా షెడ్యూల్ - ఈసీఐ పోలింగ్ స్టేషన్ల డేటా మున్సిపాలిటీల వారీగా క్రమబద్ధీకరణ - 30.12.2025 - వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల డేటా విభజన - 31.12.2025 - మున్సిపల్ వార్డుల వారీగా ఓటర్ల జాబితా రూపకల్పన - 31.12.2025 - ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ - 01.01.2026 - రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం (జిల్లా స్థాయి) - 05.01.2026 నుండి 06.01.2026 వరకు - తుది ఓటర్ల జాబితా విడుదల - 10.01.2026 జనవరి 1న విడుదలకానున్న ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే సంబంధిత నోటీసు బోర్డుల ద్వారా తెలియజేయవచ్చు. అన్ని సవరణలు పూర్తి చేసిన అనంతరం జనవరి 10, 2026న తుది ఓటర్ల జాబితా ప్రకటించబడుతుంది. ఈ తుది జాబితా ఆధారంగానే త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఉంటుంది....

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం గుండా దర్శనం

- పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్న భక్తులు



**వర్గల్ డిసెంబర్ 30, తెలుగు వెలుగు**
ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నాచారం వర్గల్ మండలం, సిద్దిపేట జిల్లా నందు నేడు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి విజయ రామారావు ఆలయ చైర్మన్ రవీందర్ గుప్తా పాలక మండలి సభ్యులు గాలి కిష్టయ్య చందనాగరాజు, కొత్తపల్లి శ్రీనివాస్, రుద్ర శ్రీహరి, ఉష రాజశేఖర్ శర్మ, కర్రె పద్మ వెంకటేశం నాయకం శ్రీనివాస్ నాచారం గ్రామ సర్పంచ్ సారిక యాదగిరి, ఉప సర్పంచ్ వినయ్ అధిక సంఖ్యలో భక్తులు సిబ్బంది పాల్గొన్నారు

# అక్రిడిటేషన్ కార్డుల పేరుతో జర్నలిస్టులను విడగొట్ట వద్దు



**గజ్వేల్ డిసెంబర్ 30, తెలుగు వెలుగు**
జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని టి యు డబ్ల్యు జే (H- 143)డిమాండ్ చేసింది. అసెంబ్లీ సమావేశాలు నడుస్తు నేపథ్యం లో జర్నలిస్టుల అక్రెడిటేషన్ ల విషయం పై 252 జీవో సవరణ చేసే విషయాన్ని అసెంబ్లీ లో లేవనెత్తాలని ఉమ్మడి మెదక్ జిల్లా శాసన మండలి సభ్యుడు యాదవ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గరిదాస్ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు కనీస హక్కుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులను భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా బ్యూరో జర్నలిస్టులకు వేరుగా రెండు కార్డుల విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీవోను వెంటనే సవరించాలని అన్నారు. గతంలో ఉన్న 239 జీవో ఆధారంగా 23 వేల కార్డులు రాగా నూతనంగా తీసుకొచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నాయని నూతనంగా వచ్చిన ఈ జీవోను బట్టి తెలుస్తుందనీ, ఇలా జరిగితే జర్నలిస్టులకు తీరని అన్యాయం ఈ ప్రభుత్వం చేసినట్లు అవుతుందన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై మీరు సభలో చర్చించి ప్రభుత్వానికి మీ ద్వారా తగు సూచన చేసి జీఓ సవరణ విషయంలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సభ్యులు కరుణాకర్, ఆభోద్దీన్, గణేష్ ,రాజు, ప్రవీణ్, మల్లేశం, ఖాదర్ పాషా, మురళి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉద్దెమర్రి వెంకటేశ్వరస్వామి ని దర్శించుకున్న ఎంపీ ఈటెల





**మేడ్చల్ : మూడు చింతలపల్లిబీఉద్దెమర్రి ప్రతినిధి తెలుగు వెలుగు**
మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ వారితో పాటు జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి ఉద్దెమర్రి గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉద్దెమర్రి వెంకటేశ్వరస్వామి ని దర్శించుకున్న మైనంపల్లి



**మేడ్చల్ : మూడు చింతలపల్లిబీఉద్దెమర్రి ప్రతినిధి తెలుగు వెలుగు**
మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎంమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు వారితో పాటు మాజీ జేడ్పీటీసీ నక్క ప్రభాకర్ గౌడ్,ఉద్దెమర్రి గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్బంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులు

» ఎరుకల రామదాస్ గౌడ్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు చిన్నకొండూర్

**తెలుగు వెలుగు డిసెంబర్ 30 రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో పురాతన శివాలయం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువ జామున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు ఎరుకల రాందాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వేకువ జామున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజానంతరం భక్తి కీర్తనలతో దేవాలయం మార్మోగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య, ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య మాజీ సర్పంచ్ బక్క స్వప్న శ్రీనాథ్, మరియు వార్డ్ మెంబర్లు గ్రామంలోని భక్తులు గ్రామ పెద్దలు శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు"

# భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలి

- మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో వేములవాడలోని భీమేశ్వర సదన్ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశాన్ని మంగళవారం జాతర ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి.గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ భక్తులు భీమేశ్వర ఆలయంలో స్వామి వారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ భీమేశ్వర ఆలయం వరకు వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్ల మరమ్మత్తులు, నిర్మాణాలు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్ స్టాండ్ లో తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. పారిశుధ్య పనుల నిర్వహణ వేములవాడ మున్సిపల్, జిల్లా పంచాయతి అధికారి సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఎక్కడా ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని, అందరి ఫోన్ నంబర్ లు ఉండాలని తెలిపారు. ఈ కేంద్రాల్లోని వారికి ఆలయానికి సంబందించిన పూర్తి సమాచారం ఉండాలని ఆదేశించారు. జాతర విధుల్లో పాల్గొనే అన్ని శాఖల అధికారులు వారి సమగ్ర యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలిపారు. ఆలయం లోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద తాగు నీటి, మజ్జిగ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. భక్తులకు అల్పాహారం ఉప్మా, పులిహోర, పెరుగు అన్నం, నీటి వసతి చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు. ప్రతి జాతర ప్రదేశాల్లో నాణ్యమైన తాగునీటిని అందుబాటులో పెట్టాలని ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులని ఆదేశించారు. మరో సమావేశం నిర్వహిస్తామని, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. ఆలయ ఆవరణలో 24 గంటలపాటు వైద్య బృందం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఫైర్ సేఫ్టీ అధికారులు ఆలయంలో పరిశీలించి, కావాల్సిన పరికరాలు వివరాలు అందజేయాలని సూచించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని, సమ్మక్క సారాలమ్మ జాతర నేపథ్యంలో బక్తుల కోసం వైద్య బృందం అందుబాటులో ఉండాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి చోట సైన్ బోర్డ్ లు ఉండాలని పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ పూర్తి యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలిపారు. దర్శనం, వెహికల్ ఇతర పాస్ లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేస్తామని విప్, ఇంచార్జి కలెక్టర్ స్పష్టం చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే వీఐపీల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వివరించారు. వేములవాడలో కావాల్సిన సైన్ బోర్డ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్లను తమకు అప్పగించాలని వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, పట్టణ సీఐ వీరప్రసాద్ తదితరులు ఉన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయులకు యోగ క్లాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వ్యాయామ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్‌లో భాగంగా మంగళవారం కోనరావుపేట మండలంలోని ప్రభుత్వ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయులకు యోగా క్లాస్ నిర్వహించడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా యోగ ఆసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, యోగా టీచర్ ఎలిగేటి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సూర్య నమస్కారాలు ఆసనాలు, ప్రాణాయామం,ధ్యానం యోగా సాధనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశం, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆర్పీలు సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అందోలు లో శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకున్న భక్తులు








**తెలుగు వెలుగు, అందోలు**
ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని సంతరించుకొని అందోల్ మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అందోల్ గ్రామంలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాథ స్వామి దేవాలయంలో స్వామివారి దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు దర్శనానికై తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అక్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఆరేటి అరుణ-సుదర్శన్ రెడ్డి,ఆరేటి స్వప్న-సురేందర్ రెడ్డి దంపతులు తులసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంట తులసి మొక్క ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తులసి మొక్క సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపమని. అనేకమైనటువంటి ఔషధ గుణాలను కలిగి ఉందని ప్రతి ఇంటా తులసి మొక్క నాటాడం ద్వారా అష్టైశ్వర్యాలు పొంది ఆరోగ్యంతో జీవిస్తారనే సదుద్దేశంతో తులసి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. అనంతరం ఆలయ పూజారి శ్యామనాథ్ శర్మ మాట్లాడుతూ.. దేశంలోని ఉత్తర ద్వార దర్శనం అంటే ఎంతో పుణ్యఫలం అని ఆయన అన్నారు. ఈ ముక్కోటి ఏకాదశి నాడు ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే జన్మ ధన్యమవుతుందని.. 3000 కోట్ల మంది దేవతలు ఆశీస్సులు మనపై ఉంటాయని మనం చేసిన తప్పుల దోషాలు తొలుగుతాయి.. మనం మొక్కిన కోరికలు నెరవేరుతాయని అయినా అన్నారు. ఈరోజు ప్రత్యేకంగా శ్రీ మహా విష్ణుమూర్తి కి ఉత్తర ద్వారం ద్వార దర్శనం చేసుకుని మెక్కుతే కోరిన కోరికలు తీరుతాయని ఆయన అన్నారు.

# తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు..

- ఆనందంగా వేడుకలు జరుపుకోండ.. కానీ చట్టానికి లోబడి మాత్రమే
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 30:**
డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించబడుతుందని, డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, బైండ్‌ఓవర్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించబడుతుందన్నారు. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలి. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, అలాగే వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడింది. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డిసెంబర్ 31 రాత్రి 10.00 గంటల నుండి నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్‌ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ముఖ్యంగా యువతపై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డిసెంబర్ 31 డ్రంకన్ డ్రైవ్ విస్తృత తనిఖీలు

- ప్రధాన కూడళ్లలో పకడ్బందీ ఏర్పాట్లు
- పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో డిసెంబర్ 31 సందర్భంగా బుధవారం విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 వేడుకలను ప్రతి ఒక్కరూ ఇంట్లోనే ప్రశాంతంగా జరుపుకోవాలని, తప్ప తాగి రోడ్లపైకి వచ్చి ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని, తాగి పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెడతామని భవిష్యత్తులో వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు.

# రైతుల కోసం వేసిన రోడ్డుపై కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు , దుష్ప్రచారం.

- డిఆర్వోకు వినతి పత్రం సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన నగునూరు రైతులు



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 30**
నగునూరు గ్రామంలో రైతుల రవాణా , రాకపోకల అవసరాల కోసం రోడ్డును నిర్మించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక రైతులందరూ కలసి వినతి పత్రం సమర్పిస్తే, ఈజీఎస్ ద్వారా రోడ్డు నిర్మాణం చేయించారని , రైతులకు ఉపయోగపడే రహదారి విషయంలో కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేసి, దుష్ప్రచారం చేయడం సరికాదని , అనిల్ చేసిన అసత్య ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని నగునూరు రైతులు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పై ఆరోపణలు చేసి, ప్రజావాణిలో కోలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేశారని నగునూరు రైతులు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వాస్తవ విషయాన్ని వివరించి, అనిల్ ప్రజావాణిలో తప్పుడు ఫిర్యాదు చేశారని జిల్లా రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగునూరు రైతులు మీడియాతో మాట్లాడారు. కొలగని అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైతుల మేలు కోసం రహదారి నిర్మాణం చేస్తే కాంగ్రెస్ నేత అనిల్ హర్షించాల్సింది పోయి మాజీ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ రహదారి చుట్టుపక్కల ఉన్న రైతుల ప్రయోజనాలను కోలగని అనిల్ గుర్తించకుండా , కేవలం మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ లక్ష్యంగా తప్పుడు ఫిర్యాదు చేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నగునూరు రైతుల కు అన్ని విధాల ఉపయోగపడే రహదారి విషయంలో తప్పుడు ఆరోపణలు చేసి ఫిర్యాదు చేసిన కొలగని అనిల్ వెంటనే ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# రాముని గుండాల కొండపై ముక్కోటి ఏకాదశి వేడుకలు





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 30:**
ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాముని గుండాల కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ద్వీదశాబ్ద ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం భక్తులు స్వామీ వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. నరేష్ అచార్యులు ఆధ్వర్యంలో ఏడుగురు వేద పండితుల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామీ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కల్యాణములో 18 జంటలు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. శ్రీవారి సేవ కోలాటం సభ్యులు కోలాటలు, భజనలు కీర్తనలు చేశారు. కార్యక్రమంలో రామగుండం యస్.ఐ సంధ్య, ఆలయ కమిటీ సభ్యులు, రవీందర్, మేడి తిరుపతి, కట్కూరి నరేష్ గౌడ్, శివ ప్రసాద్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, గంగాధర్, లింగయ్య మల్లేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్జీఎఫ్ఐ కరాటే జాతీయ స్థాయి పోటీలకు జేఎస్కేఎస్ విద్యార్థులు ఎంపిక

**- రాష్ట్ర స్థాయి పోటీలలో ఆరుగురికి బంగారు పతకాలు**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 30:** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్కూల్ గెమ్స్ ఆఫ్ ఫెడరల్ ఎస్ఎస్జీఎఫ్ఐ రాష్ట్ర స్ధాయు కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా రామగుండంకు చెందిన కరాటే క్రీడకారులు అత్యంత ప్రతిభ కనబర్చారు. పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని ఆర్సీఓఏ క్లబ్ లో నిర్వహించిన అండర్17 డిసెంబర్ 27, 28, 29 తేదిల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సెలెక్షన్ లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూలు విద్యార్థిని, విద్యార్థులు -25 పి శ్రీ రాజ్, - 66 జి విగ్నేష్ ,- 32 డి శ్రీ వర్షిని, - 36 సృష్టి తు మేని, - 48 ఈ సాయి కీర్తన, - 52 బి,సహస్ర, - 56 పి సహస్ర పథకాలు సాధించి జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 వరకు పూణేలు జరగబోయే స్కూల్ గెమ్స్ ఫెడరేషన్ ఇండియా జాతీయ పోటీలకు ఆరుగురు విద్యార్థిని, విద్యార్థులు ఎంపికైయ్యారు. రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షుటోరియో కరాటే స్కూల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తగరపు శంకర్, రాష్ట్ర కార్యదర్శి, ఏం.రమేష్, కోశాధికారి, శ్రీనివాస్ యాదవ్, జపాన్ సిటోరియో కరాటే స్కూల్ గౌరవ అధ్యక్షులు రాజ్ కుమార్, స్పందన క్లబ్ సెక్రటరీ డాక్టర్ కే నరేంద్ర సోనీ, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, బి పరమేష్, శ్రావణ్ కుమార్ పటేల్, రోహిత్ కుమార్, నిదేశ్ కుమార్, శైలజ, సంజన, అభిజ్ఞ, శుభ శ్రీ, తల్లిదండ్రులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.




# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- వేములవాడ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం(మానాల)ను ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# పశువులకు సకాలంలో టీకాలు ఇప్పించాలి

**-ఉమ్మడి మెదక్ పశుగణాభివృద్ధి ఈవో ప్రభాకర్**





**తెలుగు వెలుగు, అందోలు**
సంగారెడ్డి జిల్లా ఆందోలు మండలంలోని కోడెకల్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభి వృద్ధి సంస్థ అద్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పాడి పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స , సాధారణ చికిత్సలు, లేగ దూడలకు, మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డా. ప్రభాకర్ ,పశుసంవర్ధక ఆందోల్ మండల పశువైధ్యాదికారి డా.విహారిక హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. పశువులకు సకాలంలో ఎద గుర్తించి లింగ నిర్ధారణ ఎద సూదులు వేయించడం వలన 90% ఆడ దూడలు పుట్టడం జరుగుతుంది. దీని వలన రైతుకు లాభదాయకంగా ఉంటుంది అని అన్నారు.అలాగే పశువులకు సకాలంలో టీకాలు ఇప్పించాలని అలాగే దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు తాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యాదవ రెడ్డి, గోపాలమిత్ర సూపర్ వైజర్ అర్జునయ్య,గోపాల మిత్రలు, ప్రభు,నాగరాజు,సబార్డినెట్ ప్రతాప్, రైతులు రవీందర్ రెడ్డి, మల్లేశం, మహేష్, బీరప్ప,తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లతో ప్రజాస్వామ్యంపై దాడి - తక్షణమే శుద్ధి చేయాలి

**- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధికారులకు ఘనంగా వినతి పత్రం**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 30**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమ బోగస్ ఓట్ల నమోదు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా మారుతోందని యూత్ కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఓటు హక్కును హరిస్తూ, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి గారికి, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ గారికి బోగస్ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఘనంగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అనేక వార్డులలో మున్సిపాలిటీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కొందరు రాజకీయ నాయకులు కావాలనే తీసుకొచ్చి, తప్పుడు చిరునామాలు చూపిస్తూ, అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించి దొంగ ఓట్లను నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా జరుగుతున్న బోగస్ ఓట్ల నమోదు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని, ఇది ప్రత్యక్షంగా ప్రజల ఓటు హక్కు దోపిడీకి సమానమని మండిపడ్డారు.

నిజాయితీగా ఓటు వేసే సాధారణ ప్రజల హక్కులను కాలరాస్తూ, కుట్రపూరితంగా ఓటరు జాబితాలను



మలినం చేస్తున్నారని, ఈ దొంగ ఓట్ల కారణంగా రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం వక్రీకరించే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు సహించబోరని హెచ్చరించారు.

బోగస్ ఓట్ల వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అక్రమంగా నమోదైన ఓట్లను గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రతి వార్డులో ఇంటింటా పరిశీలన చేపట్టి, అర్హులైన వారికే ఓటు హక్కు ఉండేలా ఓటరు జాబితాను శుద్ధి చేయాలని కోరారు. దొంగ ఓట్ల వ్యవహారం పూర్తిగా ఓటు చోరీతో సమానమని, ఈ విషయంలో అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

అదే విధంగా రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలంతా అవగాహనతో ఓటు హక్కును వినియోగించుకొని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. యువత శక్తి, ప్రజల చైతన్యంతోనే





నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, ప్రశాంత్ సన్నీ, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, వార్డు సభ్యులు తాళ్లపెల్లి అంజి, అజ్జు నాయకులు జావిద్, పాతకాల ప్రవీణ్, యేబుషి అజయ్, ఇటుకల గణేష్, సూర్యతేజ రెడ్డి, సాయి తేజ, భగవాన్, అస్సాన్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో అపూర్వ ఆధ్యాత్మిక వైభవంతో ముక్కోటి ఏకాదశి మహోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 30**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కొలువైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లింది. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం అంతా భక్తి శ్రద్ధలతో ఉట్టిపడింది.





తెల్లవారుజామున నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనం కోసం బారులు తీరి నిలబడ్డారు. శంఖనాదాలు, వేద మంత్రోచ్చారణలు, భజనలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక మాధుర్యంతో నిండిపోయాయి.

ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు భార్గవ శర్మ, అర్చకులు చందర్రావు స్వామివారికి అభిషేకాలు, విశేష అలంకార పూజలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదిన ప్రాముఖ్యతను వివరిస్తూ అర్చకులు భక్తులకు ధర్మోపదేశం చేశారు. ఈ రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పాపాలు నశించి, మోక్షప్రాప్తి కలుగుతుందని పురాణోక్త విశ్వాసం ఉన్నందున భక్తులు విశేష ఉత్సాహంతో దర్శనానికి హాజరయ్యారు.

స్వామివారిని పుష్పాలంకరణతో అద్భుతంగా అలంకరించగా, రావి కంటి రాజు, గర్రెపల్లి నందం, గర్రెపల్లి లక్ష్మీనారాయణ, సూధం సత్యనారాయణలు పుష్పాలంకరణకు విరాళాలు అందించి తమ భక్తిని చాటుకున్నారు. రంగురంగుల పూలతో స్వామివారు భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. క్యాతం లింగయ్య దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బజ్జూరి శ్రీనివాస్, చిదురాల శివయ్యలు భక్తుల కోసం ప్రసాదాల పంపిణీని భక్తిపూర్వకంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం కూడా ఘనంగా జరిగి, వందలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ మహోత్సవానికి జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొద్దుల అరుణ, జుగూరు సదానందం, దేశిని రాధా సదానందం, చుంచు వీరేశం, వేముల సారంగం, కూరపాటి సాయి కృష్ణ, దాస్యపు వెంకటరామ్ నరసయ్య, విజిగిరి రవీందర్, పూసాల సతీష్, వేముల వెంకటేష్, తంగళ్ళపల్లి రామ్ కిషోర్, గూడూరు రమేష్ తదితర ప్రముఖులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హరిదాసుల కీర్తనలు, నామస్మరణ, హనుమాన్ చాలీసా పారాయణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు తమ కుటుంబాల సంక్షేమం, గ్రామ శాంతి సమృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించారు. పిల్లలు, వృద్ధులు సైతం ఉత్సాహంగా పాల్గొని పర్వదినాన్ని ఆధ్యాత్మిక ఉత్సవంగా మార్చారు.

ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, క్యూల నిర్వహణ, ప్రసాద పంపిణీ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ మాట్లాడుతూ, భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఇలాగే ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. భక్తుల విశేష ఆదరణతో ఈ ఉత్సవాలు మరింత వైభవంగా మారాయని ఆయన అన్నారు.

మొత్తంగా కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా, ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచిన మహోత్సవంగా విజయవంతంగా ముగిశాయి.

# పెస్టిసైడ్ డీలర్లకు బీసీఐ అవగాహన కార్యక్రమం

**- రైతు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దిశగా కీలక అడుగు**

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 30**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో బీసీఐ (బెటర్ కాటన్ ఇనిషియేటివ్) ఆధ్వర్యంలో పెస్టిసైడ్, ఫెర్టిలైజర్ డీలర్లకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఎఫ్ వారి ఆర్థిక సహకారంతో, “నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ” ఆధ్వర్యంలోని బీసీఐ ప్రాజెక్టు ద్వారా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రైతుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యవసాయం లక్ష్యంగా ఈ అవగాహన సదస్సు నిర్వహించబడింది.

ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండలంలోని పెస్టిసైడ్ డీలర్లకు అత్యంత ప్రమాదకరమైన పురుగుమందుల వలన కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, దీర్ఘకాలిక దుష్ప్రభావాలు, అలాగే వాటికి ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన తక్కువ విషస్వభావం గల మందులపై సవివరంగా వివరించారు. పురుగుమందుల పిచికారీ సమయంలో రైతులు తప్పనిసరిగా రక్షణ దుస్తులు ధరించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు.

సమావేశంలో బీసీఐ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బీసీఐ సంస్థ నిషేధించిన పురుగుమందులు, ప్రపంచ ఆరోగ్య సంస్థ,



గ్లోబల్ హార్మనైజ్డ్ సిస్టమ్ సూచించిన అత్యంత విషపూరిత రసాయన సమ్మేళనాలు కలిగిన మందులను రైతులు వినియోగించరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎరుపు రంగు గుర్తు గల మోనోక్రోటోఫాస్, లాంబ్డా సైహలోత్రిన్, బైఫెంత్రిన్ వంటి పురుగుమందులు అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. అలాగే కార్బన్డిజం, ప్రోపికోనజోల్ వంటి మందులను దశలవారీగా వినియోగం నుంచి తొలగించాలని సూచించారు.

ఇలాంటి పురుగుమందుల వినియోగం వల్ల క్యాన్సర్, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, నాడీ వ్యవస్థ రుగ్మతలు, జీర్ణకోశ సమస్యలు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. కార్బన్డిజం, ప్రోపికోనజోల్ వంటి మందుల వల్ల జన్యు సంబంధ వ్యాధులు, అంగవైకల్యం, సంతానోత్పత్తి సమస్యలు కూడా తలెత్తే అవకాశముందని వివరించారు. అందువల్ల రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ రకమైన హానికర పురుగుమందులను పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అంతేకాకుండా పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగించే పాన్ గ్రూప్ పురుగుమందులను కూడా క్రమంగా తగ్గించాలని సూచించారు. డీలర్లు రైతులకు హానికర మందుల స్థానంలో తక్కువ విషస్వభావం గల ప్రత్యామ్నాయ పురుగుమందులను సూచించాలని కోరారు. ముఖ్యంగా నీలం, ఆకుపచ్చ గుర్తు గల ఫ్లోనికామైడ్, ఎసిటామిప్రైడ్, నోవాల్యూరాన్ వంటి మందులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు పురుగుమందుల పిచికారీ చేసే సమయంలో మాస్క్, గ్లవ్స్, రక్షణ దుస్తులు తప్పనిసరిగా ధరించేలా డీలర్లు తమవంతు బాధ్యతగా సూచనలు ఇవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, రైతుల ఆరోగ్యాన్ని కాపాడుతూ, నాణ్యమైన మరియు సుస్థిర పత్తి ఉత్పత్తిని సాధించడమే బీసీఐ యొక్క ప్రధాన లక్ష్యమని డీలర్లకు వివరించారు. రైతులకు లాభదాయకమైన వ్యవసాయం, భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణం అందించడంలో బీసీఐ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సంపత్, రవళిక, రాకేష్, మమతతో పాటు మండలంలోని డీలర్లు, బీసీఐ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్, క్షేత్ర స్థాయి సిబ్బంది మోహన్, రాకేష్, అనిల్, సతీష్, సుమంజలి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతాంగం ఆరోగ్యం, పర్యావరణ భద్రత దిశగా ఈ అవగాహన కార్యక్రమం ఒక కీలక ముందడుగుగా నిలిచింది.

# ఇల్లందకుంట మండల ప్రజలకు పోలీస్ శాఖ ప్రకటన

- నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, భద్రంగా జరుపుకుందాం
- ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 30**
ఇల్లందకుంట మండల ప్రజలందరికీ పోలీస్ శాఖ తరఫున ముఖ్యమైన ప్రకటన. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణాలు%-ఆస్తుల రక్షణ, రోడ్డు భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పోలీస్ శాఖ కఠిన చర్యలకు సిద్ధమైంది. మండల ప్రజలందరూ పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.

- **రోడ్లపై వేడుకలు నిషేధం**

నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై కేక్ కటింగ్ చేయడం, గుంపులుగా నిలబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం పూర్తిగా నిషేధించబడింది. ఇలాంటి చర్యల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

- **డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్**

మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానాతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడుతుంది.
31 డిసెంబర్ రాత్రి మరియు 1 జనవరి రోజున మండలం అంతటా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయి. ఇందుకోసం ప్రత్యేక పోలీస్ బృందాలు నిరంతరం విధుల్లో ఉంటాయి.

- **అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్‌పై కఠిన చర్యలు**

అతివేగంగా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్ వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నిషేధించబడుతున్నాయి. ప్రజలకు శబ్ద కాలుష్యంతో ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై కఠిన కేసులు నమోదు చేస్తాము.

- **మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చట్ట అమలు**

మైనర్ పిల్లలకు వాహనాలు నడిపేందుకు అవకాశం ఇస్తే వాహన యజమానులు లేదా తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయి. పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నాము.

- **హొటళ్లు, రెస్టారెంట్లకు స్పష్టమైన ఆదేశాలు**

హొటళ్లు, రెస్టారెంట్లు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలి. నిషేధిత పదార్థాల వినియోగం, అక్రమ మద్యం విక్రయం లేదా ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరిగితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాము. ఎలాంటి మినహాయింపులు ఉండవు.

- **ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు**

31 డిసెంబర్ మరియు 1 జనవరి రోజుల్లో మండలంలోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నాము. ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం.

- **అత్యవసర సహాయం**

ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరుతున్నాము. పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుంది.
మండల ప్రజలందరూ చట్టాన్ని గౌరవిస్తూ, శాంతియుతంగా, బాధ్యతాయుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పోలీస్ శాఖ తరఫున కోరుతున్నాము.
ఇల్లందకుంట మండల ప్రజలందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు.
ఇల్లందకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్

# భీమేశ్వరాలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

- ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న భక్తులు
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వరలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామివారు, శ్రీలక్ష్మీ అనంతపద్మనాభ స్వామివారు ఉత్తరద్వారం వద్ద భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మూడుగంటలకు స్వామివారికి మంగళవాయిద్యముల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదపండితుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెల్లవారుజామున ఐదు గంటలకు శ్రీ పార్వతీరాజ రాజేశ్వరస్వామి,శ్రీ లక్ష్మీఅనంత పద్మనాభ స్వామివారలు పల్లకి సేవపై ఉత్తరద్వారం వద్ద భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ స్వామివారలను అంబారిసేవ పై ఊరేగించారు. ముక్కోటి ఏకాదశి విశిష్టతను, ఉత్తరద్వార దర్శనం ద్వారా లభించే పుణ్యఫలాన్ని పండితులు భక్తులకు వివరించారు. ఈ ఉత్సవాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ రమాదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ జారీ
# కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు

**- కొత్త జిల్లాలతో 28కి పెరిగిన జిల్లాల సంఖ్య**
రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి మారనుంది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నదాని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరుల సేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది. తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్థత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సమగ్ర సేవలు, వేగవంతమైన పరిపాలన, వనరుల సమర్థవంతమైన వినియోగం అందించగలిగే అవకాశాలు పెరుగుతాయని ఏపీ సర్కార్ అనుకుంటుంది. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి రెవెన్యూ డివిజన్‌కు మార్చారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొండుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాల సరిహద్దులను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది.

# మీ భద్రత.. ప్రయాణికుల భద్రత... మన అందరి బాధ్యత

- ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 30:**
రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఆటో డ్రైవర్స్‌కు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాల పాటింపు, సురక్షిత ప్రయాణం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలు, వాహన ధ్రువపత్రాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ ల ప్రాముఖ్యత వివరించారు. సీఐ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతకు ఆటో డ్రైవర్స్ సహకారం ఎంతో కీలకమని, ప్రతి ఆటో డ్రైవర్ బాధ్యతాయుతంగా వాహనం నడిపితే అనేక ప్రమాదాలను నివారించవచ్చని సీఐ తెలిపారు. మీరు నడిపే ఆటో లలో మీ కుటుంబం, తల్లితండ్రుల ఫోటోలు పెట్టుకోండి. మీరు ఏదైనా తప్పు చేసిన, మద్యం తాగి ఆటో లు నడిపిన ఫోటో చూసినప్పుడు మీరు చేసే తప్పు వల్ల కుటుంబం రోడ్డు పై పడవలసి వచ్చి ఇబ్బందులు పడవలసి వస్తుందనే స్పృహ తో ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటారని సూచించారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ వారికీ అందించాలని, కొంతమంది ఆటో డ్రైవర్స్ ప్రవర్తన, చేసే పనుల వలన అందరికి చెడ్డ పేరు వస్తుందని అలాంటి వారి సమాచారం పోలీస్ కి తెలియచేయాలనీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఆటోకి సంబందించిన ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పేపర్స్ ఉండాలని, ప్రతి డ్రైవర్ కి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించాలి అంటే తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలి కావున అందరు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.



# చంద్రబాబు చరిత్ర రాయాలంటే పేజీలు సరిపోవు
# చంద్రబాబుపై పుస్తాకావిష్కరణలో ఎంపి కేశినేని

సీఎం చంద్రబాబు నాయుడు చరిత్ర రాయాలంటే ఎన్ని పేజీలు అయినా సరిపోవని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన చంద్రబాబు పేరుతో బాయన శేఖర్ బాబు రాసిన పుస్తకాన్ని ఎంపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంగా చంద్రబాబు చేసిన సేవలను గుర్తు చేసేలా రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు ఆనందంగా ఉందన్నారు. సీఎంగా 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో కూడా ఆయన పాత్ర కీలకమని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఏపీ, విభజన ఏపీ అభివృద్ధిలో చంద్రబాబు ప్రస్తావన లేకుండా చరిత్ర లేదన్నారు. ఎంత కోపం ఉన్నా.. ఎంత పని ఒత్తిడి ఉన్నా.. ముఖంలో కనిపించకుండా పని చేసే ఏకైక నేత చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు జీవితమే పెద్ద చరిత్ర అని.. దేశంలోనే ఆయనది ప్రత్యేక స్థానమని చెప్పుకొచ్చారు. దేశంలో నదుల అనుసంధానం చేయాలని అనేక మంది ప్రధానులు కలలుగంటున్నారని.. చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి చూపించారని తెలిపారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన అనేక పథకాలు నేడు కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని దేశం మొత్తం కూడా అమలు
చేస్తోందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమం ముందుకు వెళ్లాలన్నా చంద్రబాబు వల్లే సాధ్యమని వెల్లడించారు. రాష్ట్ర విభజన వల్ల నష్టపోయిన ఏపీని అన్ని విధాలా గాడిలోపెట్టిన దార్శనికుడు చంద్రబాబు అని అన్నారు. ఆయన బాటలో ఆయనతో కలిసి తామంతా పని చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు గురించి అందరూ తెలుసుకునేలా పుస్తకం రాసిన శేఖర్ బాబుకు ఎంపీ కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన దొంత రమేష్



**తెలుగు వెలుగు-హుజురాబాద్:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ మర్యాదపూర్వ కలుసుకున్నారు. మంగళవారం తిరుమలలో జరిగిన ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా, తిరుమలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,నా శ్రేయోభిలాషులకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయ పరిణామాలను వివరించారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. వోడితల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైందని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జమ్మికుంట, హుజరాబాద్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకుంటామని ముఖ్యమంత్రి కి వివరించారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు
# అతిచేస్తే కఠిన చర్యలు తప్పవు

నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పలు కఠిన ఆంక్షలను విధించింది. డిసెంబర్ 31వ తేదీ రాత్రి వేడుకల నిర్వహణకు అనుమతులు ఇచ్చినప్పటికీ, రాత్రి 12 గంటల వరకు మాత్రమే కార్యక్రమాలకు అనుమతి ఉంటుందని విశాఖపట్నం సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బుల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు, అసాంఘిక చర్యలు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు పాల్గొన్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా సహించబోమని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగరమంతా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో డ్రంకె?న్‌డ్రైవ్ పరీక్షలు, ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేకంగా గస్తీ నిర్వహిస్తామని వెల్లడించారు. అతిగా మద్యం సేవించి వాహనం నడిపితే సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైక్ సైలెన్సర్లతో హడావుడి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని వెంటనే అరెస్టు చేస్తామని తెలిపారు. అలాగే ఈ వేడుకల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నగరంలోని ÷÷-లఓల్గ÷వర్లను డిసెంబర్ 31వ తేదీ రాత్రి మూసివేస్తామని ప్రకటించారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. నగర భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని.. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిక్షణం మానిటరింగ్ కొనసాగిస్తామని వివరించారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించినా లేదా వాటి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడినా అరెస్టులు తప్పవని హెచ్చరించారు. సాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధ చర్యలు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని లేదా నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు సాధ్యమవుతాయని తెలిపారు. నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలన్న ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వేడుకల పేరుతో ప్రాణాలకు ముప్పు తెచ్చే చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విశాఖపట్నం సీపీ శంఖాబ్రత బాగ్చి కోరారు.

# బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి

బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, దిల్లీలో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మమత ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం భూమిని ఇచ్చిందన్నారు. తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు. భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కేంద్రం 'ఎస్ఐఆర్' పేరుతో కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు. సర్ పక్రియను ఇంత హడావిడిగా చేయడం కుట్ర కాదా అని అన్నారు.

# ఇనుప రాతి గుట్టలను ప్రభుత్వం పరిరక్షించాలి

**●ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు**



**ఎల్కతుర్తి డిసెంబర్ 30 తెలుగు వెలుగు**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర శివారు ఆనుకొని చుట్టూ నాలుగు మండలాలకు విస్తరిస్తూ సుమారు నాలుగు వేల ఎకరాలకు పైగా ఉన్న ఇనుపరాతి గుట్టలుగా పేరుగాంచిన అటవీ ప్రాంతాన్ని పట్టాల పేరుతో బహుళ జాతి కంపెనీలు కబ్జా చేస్తున్నాయని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా విమర్శించారు ఇటీవలే బహుళ జాతి సంస్థలకు సంబంధించిన కొందరు వ్యక్తులు ఇనుపరాతి గుట్టలోని కొంత భూమిని చదును చేస్తూ అటవీ సంపదను విలువైన చెట్లను నరికి వేస్తూ రోడ్డు వేస్తున్నారు దీనిపై అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు గతంలో ఇనుపరాతి గుట్టల్లో మైనింగ్ కోసం బహుళ జాతి సంస్థలు ప్రయత్నించగా స్థానిక ప్రజా తిరుగుబాటుతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది ఈ ఫారెస్ట్ ఏరియాలోనే ఏకో టూరిజం పార్క్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో పట్టాల పేరుతో బహుళ జాతి సంస్థలు అటవీ ప్రాంతాన్ని సంపదను ధ్వంసం చేయడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు.ఇనుప రాతి గుట్టల్లో ఎన్నో విలువైన మొక్కలు మెడిసిన్ ప్లాంట్స్ ఉన్నాయి 100 కు పైగా పక్షి జాతులు అనేక జీవజాతులు ఈ అటవీ ప్రాంతంలో మనుగడ కొనసాగిస్తున్నాయి. పట్టాల పేరుతో బహుళ జాతీయ కంపెనీలు ఇష్టానుసారంగా చెట్లను తొలగించడం వల్ల అటవీ ఏరియా తగ్గి జీవజాతులకు ముప్పు ఏర్పడుతుంది అని అన్నారు ప్రభుత్వం అటవీశాఖ తక్షణమే స్పందించి ఇనుపరాతి గుట్టలోని అటవీ ప్రాంతంతో పాటుగా అందులోనే జీవజాతులను పరిరక్షించుకోవడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నూతన సర్పంచ్ గా ఎన్నికైన బానోత్ జ్యోతి నరసింహకు ఘనంగా సన్మానించిన మంత్రి వెంకట్ రెడ్డి ఎంపీ చామల ఎమ్మెల్యే కుంభం





**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి మండలంలోని పచ్చళ్ళబోడ్ తండా గ్రామ సర్పంచిగా
బానోత్ జ్యోతి నరసింహ విజయం నందు గెలుపొందిన సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆర్ అండ్ బి శాఖ సినిమాగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా వారికి జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సన్మానించారు. నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా ధ్యేయం. గ్రామ అభివృద్ధికి కొరకు ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవ సోత్ నరేష్ వార్డ్ మెంబర్ గుగులోత్ రజిత బానోత్ స్వరూప జట్రోత్ లచ్చిరామ్ మూడవత్ కంసెల్లి ధరావత్ శంకర్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌస్ నగర్ గ్రామ సర్పంచ్ బూష బోయిన గీత శ్రీశైలం యాదవ్ ఘనంగా సన్మానించిన మంత్రి వెంకట్ రెడ్డి ఎంపీ చామన ఎమ్మెల్యే కుంభం.

**●కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం**





వలిగొండ మండలం భువనగిరి మండలంలోని పరిధిలో గౌస్ నగర్ గ్రామ సర్పంచిగా భాషబోయిన గీత శ్రీశైలం యాదవ్ విజయనందు గెలుపొందిన సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ సినిమాగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సర్పంచిగా భూష బోయిన గీత శ్రీశైలం యాదవ్ మెమొంట అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామముని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు గ్రామ అభివృద్ధి కొరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడసందుల మధు వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షుడు గడసందుల కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మహారాణి ఎవరు..??

**●మధిర మున్సిపాలిటీ**
**●ఎన్నికలు సమీపిస్తున్న వేళ పట్టణంలో రిజర్వేషన్ పై ఊహాగానాలు**




**తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**
జనరల్ మహిళ రిజర్వేషన్ కాంగ్రెస్ నుండి పోటీకి సై అంటున్న మహిళా మహారాణులు చర్చించుకుంటున్న మధిర ప్రజానీకంరెడ్డి సామాజిక వర్గం నుండివేమిరెడ్డి లక్ష్మీ తులసి శీలం విద్యాలతశీలం జ్యోతి చెన్నారెడ్డి కమ్మ సామాజిక వర్గం నుండిమల్లాది సవిత పాటిబండ్ల పద్మతన్నీరు జాహ్నవిఆర్యవైశ్య సామాజిక వర్గం నుండిమిరియాల లావణ్య రంగా మధుమతి కోన సుచరితరంగా రూపతూములూరి కమల కుమారివనమా నీలిమదోసపాటి కళ్యాణి సర్వేలలో ఎవరి పేరు వస్తుందో... ఎవరుతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారి ఆశీస్సులు ఎవరికి అందుతాయో వేచి చూడాలి.

## సుప్రభాతంతో శ్రీ వారిని నిద్ర మేల్కొలిపి నిత్యారాధనలు ప్రత్యేక పూజలోపాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ చామల విప్ బిర్లా ఐలయ్య నవీన్ యాదవ్

**●స్వర్ణ గిరిలోవైకుంఠ ఏకాదశి భక్తులతో కిటకిట లాడుతున్న భక్తజనం....**
**●ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీమన్నారాయణ కలియుగ ప్రత్యక్ష దైవం..**





**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి మండల కేంద్రంలోని స్వర్ణ గిరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి విష్ణుమూర్తి కొలువై ఉన్న శ్రీమన్నారాయణ కలియుగ వైకుంఠ పురి. స్వర్ణగిరి ప్రముఖ వైష్ణవ క్షేత్రం స్వర్ణగిరిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంబరాన్నంటాయి. మంగళవారం తెల్లవారుజామున 3.00 గంటలకు సుప్రభాతం తో శ్రీ వారిని నిద్ర మేల్కొలిపి నిత్యారాధనలు పూర్తి చేశారు. అనంతరం స్వామి వారిని గరుడవాహనం మీద వేంచేపు చేసి ఆలయ ప్రదక్షిణగా ఉత్తర ద్వారం వద్ద కొలువుదీర్చారు. వైకుంఠ ద్వారమునకు ఆలయ వ్యవస్థాపకులు స్వర్ణ గిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధర్మకర్తలు శ్రీ మానేపల్లి రామారావు మురళీకృష్ణ గోపీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం ద్వారా భక్తులు ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. విశేష పుష్పాలంకరణతో విద్యుత్ దీప కాంతులతో దేదీప్యంగా వెలుగొందుతున్న స్వర్ణగిరి క్షేత్రాన్ని దర్శించుకొని లక్షలాది భక్తులు తన్మయత్వం పొందారు. అదేవిధంగా ప్రముఖ రాష్ట్ర మంత్రివర్యులు సివిల్ సప్లై శాఖ దుద్దుర్ల శ్రీధర్ బాబు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు, ఆలేరు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కుటుంబ సమేతంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కుటుంబ సభ్యులకు విచ్చేసి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాల్వాతో సన్మానించారు. స్వామివారిని తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయాలను దర్శించుకున్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గాండ్ల మల్లేశం ఎన్నిక



**తెలుగు వెలుగు డిసెంబర్ 30**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిసెంబర్ 28, 29 తేదీలలోజరిగిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) 4 వ రాష్ట్ర మహాసభల్లో పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాండ్ల మల్లేషమును రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు.
గాండ్ల మల్లేశం గతంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి సంస్థ ఎదుగుదలకు,పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పౌర, ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ కృషిని గుర్తించి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీ కి మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో సంస్థ తీసుకునే నిర్ణయాలకు,సంస్థ ఎదుగుదలకు నా వంతు కృషి, పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా మల్లేశం పేర్కొన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన గాండ్ల మల్లేశం కు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కే.రాజు , ఎం. అంజన్న , బి.సుధాకర్ అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

# స్వర్ణగిరి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య





**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
ముక్కోటి వైకుంఠ ఏకాదశీ పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం స్వర్ణగిరి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఉత్తర ధ్వారాం గుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు బీర్ల అయిలయ్య గారికి ప్రత్యేక స్వాగతం పలికి ఆలయంలోకి స్వాగతించారు.ముందుగా జల నారాయణ స్వామిని కోనేటి లో దర్శించుకున్నారు. ఆ తర్వాత ఉత్తర ధ్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆ తర్వాత ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు, స్వామి వారి చిత్రపటం తో పాటు లడ్డు ప్రసాదం అందజేశారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి గీతా మందిరం కృష్ణుడి గుడి లో వైకుంఠ ఏకాదశి వేడుకలు..



**తెలుగు వెలుగు మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**
మధిర వేణుగోపాల స్వామి గీతా మందిర్ నందు గుడి చైర్మన్ చిరుమామిళ్ల విజయ రాణి గారి ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# ప్రముఖ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం ను ఘనంగా సన్మాన ముస్లిం మైనారిటీ కమిటీ



**తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**
ప్రముఖ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం గారు అడిషనల్ స్టాండింగ్ ప్రభుత్వ న్యాయవాది (కౌన్సిల్) గా నిమిత్తమైన సందర్భంగా మధిర ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు ఈరోజు న్యాయవాది సుబ్రహ్మణ్యం గారి ఆఫీస్ మధిర నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర ప్రముఖ న్యాయవాది గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న దేవరపల్లి సుబ్రహ్మణ్యం గారు మరెన్నో ఉన్నత పదవులను పొందాలని మధిర ప్రాంత ప్రజలకు తమ యొక్క సేవలను మరెన్నో అందించవలసిందిగా కోరుకుంటూ శుభాకాంక్షల ను తెలియజేశారు.

# యాసంగి లో ఆరుతడి పంటలు పండించాలి,



**తెలుగు వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30:**
యాసంగి లో వరి కి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని భీమారం మండల వ్యవసాయ అధికారిఏ. సుధాకర్ అన్నారు, మంగళవారం రోజున భీమారం రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, రైతులు యాసంగిలో మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, నువ్వులు, పొద్దు తిరుగుడు, పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అరుణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం డిసెంబర్ 31 2025

# పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలదే - తూమాటి నవీన్ రెడ్డి మధిర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

**తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

ఈరోజు మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మదిర నియోజక వర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐదు మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నియోజకవర్గ మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తూమాటి నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో నిత్యం కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు, ఉచిత బస్సు ప్రయాణం నుండి నేటి సన్న బియ్యం వారికి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే సొంతం అని వారు కొనియాడారు.



200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర గృహాలు, సన్న బియ్యం, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు, హాస్టల్స్ లో విద్యార్థులకు మిస్ చార్జీల పెంపకం ఇలా అనేక విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ముందుకు సాగుతున్న వేళ ఈ పథకాలన్నీ ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ దే అని నవీన్ రెడ్డి గారు తెలిపారు. నూతనంగా రావినూతల సర్పంచ్ గా ఎన్నికైన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రూ నాయక్ ను తూమాటి నవీన్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు

మధిర నియోజకవర్గంలో గౌరవ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ కృషి చేయాల్సిందిగా కోరారు , వారు కమిటీలను స్పష్టమైన ప్రణాళికతో కూడిన కార్యచరణను వివరించారు.

త్వరలో గ్రామంలో పార్టీ కోసం పనిచేసే యువతి యువకులను గుర్తించి వారిని కమిటీ లోకి తీసుకోవాలి అని సూచించారు ,గ్రామ కమిటీలకు ప్రతి గ్రామం నుండి ముగ్గురు పేర్లు సూచించాలి అని తెలిపారు ,మండలాల వారీగా యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తూ పనితీరు ఆధారంగా యువజన కాంగ్రెస్లో ప్రమోషన్ తో పాటు ఖాళీగా ఉన్నటువంటి పదవులకు కొత్త ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు , జనప్రియ కుమార్ , సురేష్, నంద్రు బాబూరావు , పర్సగానీ వేణు ,జంగం రాజేష్ , బద్రు నాయక్ , రాజీవ్ గాంధీ , బిచ్చాల అన్వేష్ ,కందుల పవన్ ,ప్రవీణ్ కుమార్ ,లక్ష్మణ్ , వసీం, గోపి నాథ్ ,రాహుల్ ,కార్తీక్, సాయి,వాసుదేవ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు

# జనతా క్లబ్, ముద్రగణం మనోజ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన

- **ఉచిత మోగా శిబరానికి విశేష స్పందన...**
- **మేడ్చల్ మల్కాజిగిరి ,**

**30 డిసెంబర్ ,తెలుగు వెలుగు**

మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో జనతా క్లబ్ , ముద్రగణం మనోజ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మేఘ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఉచిత మేఘ వైద్య శిబిరంలో యశోద ఆసుపత్రి , సోలిస్ కంటి ఆస్పత్రుల సహకారంతో నిర్వహించిన బిపి, షుగర్, దంతా, కంటి పరీక్షల శిబిరంలో సుమారు 1000 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారని నిర్వాహకులు తెలిపారు. అర్హులైన 600 మందికి కంటి ఆపరేషన్లతో పాటు కంటి అద్దాలు, రక్త పరీక్షల





నమూనా సేకరించామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనతా క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ ముద్రగణం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో మిర్జాల్గూడలో గల సర్వే నంబర్ 894 లో 418 గజాల స్థలం జనతా క్లబ్ పేరు మీద ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ఈ స్థలంలో భూమి పూజ చేసి ఒక ఆసుపత్రిని నిర్మాణం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని జనతా క్లబ్ అధ్యక్షులు జి రామకృష్ణ, ముద్రగణం మనోజ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనతా క్లబ్ అధ్యక్షులు జి రామకృష్ణ, ముద్రగణం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్ కుమార్ యాదవ్, జనతా క్లబ్ కార్యదర్శి కేజీ అశోక్ కుమార్, కోశాధికారి పెరుమాళ్, ఉపాధ్యక్షులు షికారి అరవింద్ యాదవ్ తోపాటు సభ్యులు కామేశ్వరరావు, ఎం.ఎస్ రమేష్ , డానియల్ జయరాజ్, అరుణ్ కుమార్, ఎన్ గోపాల్లతోపాటు స్థానిక నాయకులు యశోద ఆసుపత్రి వైద్యులు సోలిస్ కంటి ఆసుపత్రి వైద్యులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోకండి

- **మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా" శబరీష్.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, తెలుగు వెలుగు డిసెంబర్ 30,**

డిసెంబర్ 31, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు.డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లో ఎలాంటి డీజే కార్యక్రమాలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు



తెలిపారు.రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్తో వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రోడ్లపై క్రాకర్స్ కాల్చడం కేకులు కట్ చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడాన్ని సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీ హెచ్చరించారు.డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది కానీ ప్రాణం ఒక్కటే" అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ డా. శబరీష్ కోరారు.ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల కోసం వేసిన రోడ్డుపై కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు , దుష్ప్రచారం...

- **అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు..**
- **వాస్తవాలను జిల్లా అధికారులకు తెలియజేశాం... తప్పుడు ఫిర్యాదు ను అనిల్ వెంటనే వెనక్కి తీసుకోవాలి...**
- **డిఆర్వోకు వినతి పత్రం సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన నగునూరు రైతులు**

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ డిసెంబర్30**

నగునూరు గ్రామంలో రైతుల రవాణా , రాకపోకల అవసరాల కోసం రోడ్డును నిర్మించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక రైతులందరూ కలసి వినతి పత్రం సమర్పిస్తే, ఈజీఎస్ ద్వారా రోడ్డు నిర్మాణం చేయించారని , రైతులకు ఉపయోగపడే రహదారి విషయంలో కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేసి, దుష్ప్రచారం



చేయడం సరికాదని , అనిల్ చేసిన అసత్య ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని నగునూరు రైతులు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పై ఆరోపణలు చేసి, ప్రజావాణిలో కోలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేశారని నగునూరు రైతులు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వాస్తవ విషయాన్ని వివరించి, అనిల్ ప్రజావాణిలో తప్పుడు ఫిర్యాదు చేశారని జిల్లా రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగునూరు రైతులు మీడియాతో మాట్లాడారు. కొలగని అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైతుల మేలు కోసం రహదారి నిర్మాణం చేస్తే కాంగ్రెస్ నేత అనిల్ హర్షించాల్సింది పోయి మాజీ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ రహదారి చుట్టుపక్కల ఉన్న రైతుల ప్రయోజనాలను కోలగని అనిల్ గుర్తించకుండా , కేవలం మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ లక్ష్యంగా తప్పుడు ఫిర్యాదు చేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నగునూరు రైతుల కు అన్ని విధాల ఉపయోగపడే రహదారి విషయంలో తప్పుడు ఆరోపణలు చేసి ఫిర్యాదు చేసిన కొలగని అనిల్ వెంటనే ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కలెక్టరు కలిసిన రైతులు పెంచాలా సీతారామరాజు, శ్రీనివాసరావు, పురుషోత్తం మల్లేశం, వేల్పుల శ్రీనివాస్, దాసరి భూపతి, మూల కృష్ణ రెడ్డి, యాస్వాడ జగదీష్, ఆ రెల్లి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, పూదారి రమేష్, మురహరి రావు, అలుస సత్యం, రవి, మల్లయ్య తదితర రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# అభివృద్ధి బాటలో ఎల్లికట్ట గ్రామం





ఎలికట్ట గ్రామ సర్పంచ్ సుమిత్ర భీమయ్య

**తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 30**

ఎల్లికట్ట గ్రామ చెన్నకేశవస్వామి ఆంజనేయస్వామి ఆలయం ముందు ఉన్న మోరీ లో పూడిక తీయడం తో పాటు మోరీ లో గునలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట గ్రామ సర్పంచ్ సుమిత్ర బీమయ్య, నక్కపోతూ తిరుపతి, నుకం తిరుపతి,బజారు పవన్, నక్కపోతూ శ్రీను, నుకం రమేష్ , నుకం ఆంజనేయులు పాల్గొనడం జరిగింది

# హైదరాబాదులో టా ప్రా రాష్ట్ర మహాసభలు

- **పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**
- **టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్**

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్30**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదు నగరంలోని సుందరయ్య విజ్ఞాన భవన్లో జరిగిన ఆరవ రాష్ట్ర మహాసభలలో కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ,ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్ గౌరవ అధ్యక్షుడు కట్టా నాగభూషణాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్ సమస్యల పరిష్కారంలో టా ప్ర సంఘము రాష్ట్రంలోనే టాప్ గా నిలవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు. రాష్ట్ర ప్రభుత్వము పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులో తాత్సారం చేయడం మూలంగా పెన్షనర్స్ తమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందక మరణానికి గురి కావడం పట్ల పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసినారు .అంతేకాకుండా పెన్షనర్ల మరణానికి కారణమవుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ





పనితీరును ఈ సందర్భంగా తీవ్రంగా దుయ్యబట్టినారు .2024 మార్చి నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయుల కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏ మాత్రమూ ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించి పెన్షనర్లు మనోవేదనకు గురి కాకుండా ఆత్మస్థైర్యాన్ని పొందేటట్టుగా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని డిమాండ్ చేసినారు.అదేవిధంగా జూలై 2023 నుండి నూతన పి ఆర్ సి ని అమలుపరచి పెండింగ్ లోనున్న డిఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించినారు. ఈ మహాసభలలో జిల్లా నుండి టా ప్ర సంఘ నాయకులు పెద్దపేట రమేష్ ,భారత ప్రభాకర్ ,చీకట్ల సమ్మయ్య ,మండల వీరస్వామి, గరిగే చంద్రయ్య, కే రామచంద్రం, బి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

# శస్త్రలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**తెలుగు వెలుగు హుజురాబాద్ డిసెంబర్30**

హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ లో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ద్వారం వద్ద పూలు, ఆకులతో వైకుంఠ ద్వారం ఏర్పాటు చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని పెట్టారు. విద్యార్థులు ద్వారం గుండా వెళ్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. విద్యార్థులు భక్తి గీతాలు ఆలపించారు. మన పండుగల సాంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ వేణు మాధవ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల



సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెళ్లిరోజు సందర్భంగా దాతృత్వాన్ని చాటుకున్న దంపతులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,తెలుగు వెలుగు డిసెంబర్ 30,**

పది సంవత్సరాల వైవాహిక జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా కాపరబోయిన సుజాత, గణేష్ కృష్ణ దంపతులు. మాధవాపురం ఉన్నత పాఠశాలలో వివాహ వార్షికోత్సవం జరుపుకున్నారు. సుజాత పనిచేస్తున్న మాధవాపురం ఉన్నత పాఠశాలకు 10,000 రూపాయల చెక్కును విరాళంగా అందజేసి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలబోజు స్నేహలత,రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య,





రమాదేవి,పరమాత్మ చారి, బాబురెడ్డి, సౌభాగ్య, మమత,భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు జయప్రకాశ్ లోయ, విశ్వనాథం, భూపాల్ రెడ్డి,నాగేందర్, రామకృష్ణ, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, రోహిత్, గంగాధర్,నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని దంపతులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థులు దుర్మరణం





- **ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళిన విద్యార్థినులు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు డిసెంబర్ 30**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రం ముల్కనూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కడియాల కోటేశ్వరరావు కుమార్తె కడియాల భావన మరియు గార్ల మేజర్ గ్రామపంచాయితీ కు చెందిన పుల్లఖండం నాగేశ్వరరావు కుమార్తె పుల్లఖండం మేఘన

కాలిఫోర్నియాలో కారు లో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు లోయలో పడి మృతి చెందారు. మృతుల కుటుంబాలను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ మనో ధైర్యాన్ని అందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారది, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గార్ల మండల మాజి వైస్ ఎంపీపి కట్టెబోయిన శ్రీనివాస్,సిపిఐ జంపాల వెంకన్న,సోమనబోయిన కృష్ణమూర్తి,శరుపుద్దీన్, ఎద్దు వెంకన్న తదితరులు

తక్షణమే వారి పార్దివ దేహాలను గార్ల కు తరలించే లాగా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కి స్థానిక ఎంపీ మరియు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456